


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఆదివారం 30 నవంబర్ 2025

## వైఎస్ఆర్ కడప

పేజీలు - 08







# దిత్వా తుఫాన్.. అలర్ట్!



## కలెక్టర్ సమీక్ష..

కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా స్థాయి అధికారులతో శనివారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పంట నష్టం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై తగు సూచనలు చేశారు. తుఫాను ప్రభావం కారణంగా ఎదురయ్యే ఎలాంటి పరిణామాలనైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లాయంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు.

కడప ప్రతినిధి- మేజర్‌న్యూస్

**జిల్లాకు దిత్వా తుఫాన్ ముప్పు పొంచి ఉంది. రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశంఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికలు జారీ చేసింది. దీంతో జిల్లా యంత్రాంగం అలర్ట్ అయ్యింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తుఫాన్ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అప్రమత్తంగా ఉండాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ప్రత్యేక కంట్రోల్ రూములు ఏర్పాటు చేశారు.**

ప్రస్తుతానికి నైరుతి బంగాళాఖాతం, ఆనుకుని ఉన్న శ్రీలంక తీరం సమీపంలోని కారైకాల్‌కి 150 కి,మీ., పుదుచ్చేరికి 250 కి.మీ, చెన్నైకి 350కి.మీ దూరంలో దిత్వా తుపాను కేంద్రీకృతమై ఉన్నట్లు తెలుస్తోంది. ఆదివారం తెల్లవారుజామునకు తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణకోస్తాంధ్ర తీరాలకు చేరుకునే అవకాశం ఉంది. దీని ప్రభావంతో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు, ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందిని ఏపీ విపత్తుల (మిగతా 2పేజీలో)

తుఫాన్ ప్రభావంపై అంతటా..
**అప్రమత్తం!**

- జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి
- ప్రత్యేక కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు..
- అందుబాటులో రెస్క్యూ టీమ్స్
- కలెక్టర్‌తో ఫోన్‌లో సమీక్షించిన హెూంమంత్రి అనిత
- ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు

---

అరటి రైతులను ప్రభుత్వం
## ఆదుకోవాలి
చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ : వార్త 4వ పేజీలో

పులివెందుల మున్సిపాలిటీకి నిధులు ఇవ్వని
## ప్రభుత్వం
పులివెందుల మేజర్‌న్యూస్: 5లో



వైభవం.....
## హరిహర పుత్రని గ్రామోత్సవం
ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ : 6లో



---

టన్ను రూ.9వేలతో..
# అమ్మకానికి సిద్ధం
నల్లపురెడ్డి పల్లె రైతులు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మండల పరిధిలో నల్లపురెడ్డి పల్లె గ్రామంలో రెండు రోజుల క్రితం కూటమి ప్రభుత్వానికి చెందిన మార్కెట్ యార్డ్ చైర్మన్లు అరటి తోట లను పరిశీలించి టన్ను ద్వారా 11000 ఉన్నాయని చెబుతున్నారు. మాటన్న ధర 11000కే కాదు తొమ్మిది వేలకు కూడా విక్రయాలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నామని నల్లపురెడ్డిపల్లి ..మిగతా 2పేజీలో

పేద-మధ్యతరగతి కుటుంబాలను నాశనం చేస్తున్న
# ఆన్‌లైన్ మట్కా



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని యూత్ కొద్ది రూపాయలు పెట్టి పెద్ద మొత్తంలో డబ్బు గెలుస్తామని ఆశ చూపిస్తూ ఆన్‌లైన్ మట్కా యాప్‌లు పేద, మధ్య తరగతి కుటుంబాలను బానిసలుగా మార్చుతు న్నాయి. ప్లేస్టోర్‌ల్లో లేని ఈ యాప్‌లు టెలిగ్రామ్, వాట్సాప్ లింకుల ద్వారా మొబైల్‌ఫోన్లలోకి చేరి లక్షలాది మందిని వలలోకి లాగుతున్నాయి. మొదట 50-100 రూపాయల లాభం చూపిస్తాయి. తర్వాత ఆశపెట్టి వందలు, వేల రూపాయలు పోగొట్టిస్తాయి. చాలా కుటుంబాలు నెల జీతం, బంగారం, సొమ్ములన్నీ కోల్పోయి అప్పుల బారిన పడుతున్నాయి. కొందరు ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారు. ఈ జూదం ప్రత్యేకంగా ..మిగతా 2పేజీలో

మున్సిపల్ అత్యవసర సమావేశం
# రసాభాస

- సిసిని సెక్షన్ మార్చడం పై కమిషనర్, వైసీపీ కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం
- తనకు తెలియకుండా సిసిని వేరే సెక్షన్‌కు మార్చడం ఏమిటి - మున్సిపల్ ఛైర్ పర్సన్ లక్ష్మీదేవి
- తన సిబ్బందిని మార్చే హక్కు తనకు వుంది - మున్సిపల్ కమిషనర్
- 22 అంశాలలో 3 వాయిదా... మిగిలినవి ఆమోదించాం - ఛైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ భవనంలో శనివారం మున్సిపల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మున్సిపల్ అత్యవసర సమావేశం రసాభాసగా మారింది. సిసి ని సెక్షన్ మార్చడం పై కమిషనర్, వైసీపీ కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం మొదలైంది. తనకు తెలియకుండా సిసిని వేరే సెక్షన్ కు మార్చడం ఏమిటని మున్సిపల్ ఛైర్ పర్సన్ లక్ష్మీదేవి ప్రశ్నించగా, తనకు తెలియకుండా అజెండాను రూపొందిస్తే మార్చానని, తన సిబ్బంది ని మార్చే హక్కు తనకు వుందని మున్సిపల్ కమిషనర్ చెప్పగా వైసీపీ కౌన్సిలర్లు అడ్డుకున్నారు. దీంతో ..మిగతా 2పేజీలో

# టన్ను రూ.9వేలతో.. అమ్మకానికి సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

గ్రామానికి చెందిన అజ్జు గుట్ట భాస్కర్ రెడ్డి రామ మల్లేశ్వర్ రెడ్డి అన్నారు. టన్ను ధర 9000 ఉన్న కాయలు కోసేవారే లేరు. మార్కెట్ యార్డ్ చైర్మన్ మాత్రం టన్ను ధర 11000 ఉన్నట్లు అబద్ధాలు చెబుతున్నారు. అరటికాయలు ధర కనీసం గిట్టుబాటు ధరలు లేకపోవడంతో వారం పది రోజుల క్రితం అరటి పంటలకు ధరలు లేక తోటలోనే చెట్లకే కాయలు మాగిపోతుంటే రైతులు అలాగే వదిలేసిన సందర్భాలు కూడా ఉన్నాయి మరి కొంతమంది రైతులు మేకలకు గొర్రెలకు మేతగా వేసిన సందర్భాలు కూడా ఉన్నాయి కూటమి నాయకులవి మాట్లాడకుండా ప్రస్తుతం 11 వేలు ధర ఉన్నట్లు చెబుతున్నారు అది సబబు కాదన్నారు. మా తోటల్లోనే సుమారు 30 40 టన్నులు అరటికాయలు అమ్మడానికి సిద్ధంగా ఉన్నాయి ఎవరైనా వస్తే 9000కే టన్ను ఇస్తామని ఆ రైతులు అంటున్నారు. కూటమి ప్రభుత్వానికి రైతుల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే అరటి ధరకు గిట్టుబాటు ధర కల్పిస్తే బాగుంటుందని వారు కోరుకుంటున్నారు

## పేద-మధ్యతరగతి కుటుంబాలను నాశనం చేస్తున్న ఆన్‌లైన్ మట్కా

(మొదటి పేజీ తరువాయి)

కూలీలు, డైలీ వేజ్ వర్కర్లు, చిన్న వ్యాపారులు, యువత, విద్యార్థులను టార్గెట్ చేస్తోంది. తల్లిదండ్రులు పిల్లల ఫోన్లపై అప్రమత్తం ఉండాలి. పోలీసులు ప్రయత్నిస్తున్నా, ఈ యాప్‌లు రహస్యంగా షేర్ అయ్యే కారణంగా నియంత్రించడం కష్టంగా మారింది. ప్రభుత్వ స్థాయిలో కఠిన చర్యలు అత్యవసరం. తక్కువ కష్టంలో ఎక్కువ లాభం చూపే దారి చివరికి జీవితాన్ని నష్టాల్లోకి నెట్టేస్తుంది. ఆన్‌లైన్ మట్కా ఆట కాదు. కుటుంబాలను కూల్చే ప్రమాదకర వల.

## పైలేరియా నిర్మూలన లక్ష్యంతో ఇంటింటి సర్వే..!



**బి కోడూరు, మేజర్‌న్యూస్ :** పైలేరియా నిర్మూలన లక్ష్యంతోనే ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందని ,మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహారెడ్డి అన్నారు. రాబోయే రోజులలో పైలేరియా ,మలేరియా, డెంగ్యూ, లేని ప్రాంతాలుగా తీర్చిదిద్దాలన్నారు. బి.కోడూరు పరిధిలోని శనివారం పాయలకుంట్లలో ఫైలేరియా, లార్వా, డెంగ్యూ సర్వేలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ, ఈనెల 24వ తేదీ నుండి బద్వేల్ ,పోరుమామిళ్ల, బికోడూరు మండలాల గ్రామాలలో రాత్రి సమయాలలో సర్వే, అలాగే రక్తపూతలను సేకరించడం జరిగిందన్నారు. తాము, ఏఎన్ఎం, ఆశాలు ఆరోగ్య సిబ్బంది చేత ఇంటింటి సర్వే నిర్వహించి వారికి ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి తెలియజేయడం జరిగింది. దోమకాటు ద్వారా పైలేరియా, మలేరియా, డెంగ్యూ ,చికెన్ గున్యా, మెదడు వాపు వ్యాధి వస్తుంది అన్నారు. లార్వాను అరికడితే దోమ నివారణ అవుతుందన్నారు. దోమతెరలు శ్రేయస్కరం అన్నారు. దోమ పుట్టకూడదు దోమ కుట్టకూడదు. ప్రతి వ్యక్తి సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ విలియం, సిహెచ్ఓ ప్రియదర్శిని, విద్యార్థులు భారీ ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## ఫ్యాన్‌కు ఉరి వేసుకొని వేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**పులివెందుల, మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని ఇస్లాంపురంలో నివాసముంటున్న నూరు అనే వ్యక్తి శనివారం ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి. నూరు అనే వ్యక్తి మాబి అనే అమ్మాయితో వివాహం జరిగింది వివాహం జరిగిన నాలుగు సంవత్సరాలకే ఇద్దరు విడిపోయారు. అప్పటినుంచి నూరు పులివెందులలోని హెచ్.పీ గ్యాస్‌లో పనిచేస్తూ ఉన్నాడు. తల్లి దగ్గరే ఉంటూ ఆయన కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ నేపథ్యంలో శనివారం తల్లి వారి బంధువులైన గుంతకల్లు వెళ్లడంతో ఇంటిలో పిల్లలు కూడా దూరంగా ఉన్నారని జీవితం మీద విరక్తి చెంది మద్యం మత్తులో ఫ్యాన్‌కురేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈమెరకు కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నామన్నారు.

# దిత్వా..అలర్ట్!

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. దిత్వా తుఫాన్ ప్రభావం జిల్లాపై కూడా వుండనుండడంతో అప్రమత్తంగా ఉండాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. తుఫాను పరిస్థితులను ఎదుర్కొనే చర్యలు, సంసిద్ధతపై.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా స్థాయి అధికారులతో శనివారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పంట నష్టం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై తగు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తుఫాను ప్రభావం కారణంగా ఎదురయ్యే ఎలాంటి పరిణామాలనైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లాయంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. ముందస్తు జాగ్రత్తగా అధికారులు మండలాల వారీగా చెరువు కట్టలు, కాలువ గట్ల పరిరక్షణపై దృష్టి పెట్టాలని, వాగులు, వంకలు, కుంటల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

వర్షాలు అధికంగా కురిస్తే రిజర్వాయర్లు, నదులు, వాగులు, వంకలు, చెరువులు.. ఉప్పొంగే అవకాశాలు ఉన్నందున.. పరివాహక ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తూ అవసరమైన సహాయక చర్యలను అందించేందుకు సంబందిత సిబ్బందితో 24 గంటలు సిద్ధంగా ఉండాలన్నారు. జిల్లా అధికారులు మొదలు నియోజకవర్గ, మండల, సచివాలయ, గ్రామ స్థాయి వరకు ప్రతి అధికారి సిబ్బంది వారి స్థానాలలో అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రధానంగా రెస్క్యూ టీమ్ ను కూడా అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

**పంటనష్టం జరగకుండా రైతులను అప్రమత్తం చేయండి..**

వ్యవసాయ, ఉద్యానవన పంటల సాగు చేసే రైతులను అప్రమత్తం చేయాలని పంట నష్టం జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై రైతులను అప్రమత్తం చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడా పాడి, పశు నష్టం జరగకుండా పశు సంవర్థక సహాయకులు బాధ్యత వహించాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు వర్షాల కారణంగా విద్యుత్ అంతరాయం అయితే.. వెంటనే దానిని పునరుద్ధరించేలా చర్యలు చేయపట్టాలన్నారు. అన్ని మండలాల్లో తహశీల్దార్లు తాత్కాలిక పునరావాస కేంద్రాలను సిద్ధం చేసుకోవాలన్నారు. పీహెచ్‌సీలలో డాక్టర్లు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు అందుబాటులో ఉండాలన్నారు.

**ప్రత్యేక కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు..**

అత్యవసర సహాయ సమాచార నిమిత్తం శనివారం కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేశారు. డిసెంబర్ 4వరకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కంట్రోల్ రూంలో 21 మంది సిబ్బందికి 3 షిఫ్టుల్లో 24/7 విధులు నిర్వర్తించేలా ఏర్పాట్లు చేశారు. అలాగే కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవో కార్యాలయాల్లో 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూమ్ నెంబర్లను సద్వినియోగం చేసుకునేలా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.

జిల్లా కలెక్టరేట్ కార్యాలయం,కడప కంట్రోల్ రూమ్: 08562- 246344
ఆర్డీవో కార్యాలయం, కడప : 08562 - 295990
ఆర్డీవో కార్యాలయం, జమ్మలమడుగు : 95028 36762
ఆర్డీవో కార్యాలయం, బద్వేలు : 6301432849
ఆర్డీవో కార్యాలయం, పులివెందుల : 98499 04111

**కలెక్టర్‌తో సమీక్షించిన హోంమంత్రి అనిత..**

తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర హోంమంత్రి అనిత శనివారం ఫోన్ ద్వారా మాట్లాడి సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరితో జిల్లా పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ముందస్తు జాగ్రత్త చర్యలు పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తుపాను సమాచారాన్ని ఎప్పటికప్పుడు క్రిందిస్థాయి అధికారులకు, ప్రజలకు తెలియజేయాలి. క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం అనుక్షణం అలెర్ట్ గా ఉండాలని ఆదేశించారు.

## మున్సిపల్ అత్యవసర సమావేశం రసాభాస

(మొదటి పేజీ తరువాయి)

మున్సిపల్ కమిషనర్ చిత్తా రవిచంద్రారెడ్డి బయటకు వెళ్లడం, ఆయనతో పాటే ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, టిడిపి కౌన్సిలర్లు సమావేశం బాయ్ కాట్ చేస్తూ బయటికి వెళ్లారు. వివరాల్లోకెళితే శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వైసిపి కౌన్సిలర్లు, చైర్పర్సన్ కు తెలియకుండా చైర్పర్సన్ సీసీని ఎందుకు మార్చారని మున్సిపల్ కమిషనర్ ను ప్రశ్నించారు. అందుకు మున్సిపల్ కమిషనర్ చైర్ పర్సన్ కు జరిగిన విషయాన్ని వివరించేందుకు ప్రయత్నం చేయగా వైసిపి కౌన్సిలర్లకు మున్సిపల్ కమిషనర్ మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. తనకు తెలియకుండా మున్సిపల్ అజెండాలో పొందుపరచిన అంశాలు తన అనుమతి లేకపోయినా పొందుపరిచిన అజెండాను సమావేశంలో తీసుకురావడంపై సభ దృష్టికి తెచ్చే ప్రయత్నం చేశారు. అజెండాలో తన అనుమతి లేకుండా పొందుపరచిన అంశాల గురించి సంబంధిత అధికారులు సమాధానం చెప్పే పరిస్థితి లేదని అలాంటి సమావేశంలో తాము పాల్గొనాల్సిన అవసరం లేదని బయటకు వెళ్లి పోయారు. బయటకు వెళుతున్న కమిషనర్ ను వైసిపి కౌన్సిలర్లు బయటకు వెళ్లకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారు. మున్సిపల్ కమిషనర్ తో పాటు స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి కూడా సమావేశం నుండి బయటకు వెళుతుండగా వైసిపి కౌన్సిలర్లు అడ్డుకునే ప్రయత్నం చేయడంతో అక్కడే బందోబస్తుగా ఉన్న పోలీసులు వైసిపి కౌన్సిలర్లను పక్కకు నెట్టే ప్రయత్నం చేయడంతో పోలీసులకు వైసీపీ కౌన్సిలర్లకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీముని పల్లి లక్ష్మీదేవి నాగరాజు అధ్యక్షతన మున్సిపల్ సమావేశాన్ని కొనసాగిస్తున్నట్లు వైసిపి కౌన్సిలర్లు మరియు పాలకమండలి సభ్యులు అజెండాలోని పొందుపరచిన అంశాలను మూడింటిని తప్ప మిగతా అన్ని అంశాలను ఆమోదం తెలుపుతున్నట్లు చైర్పర్సన్ మీడియాకు తెలిపారు.

**తనకు తెలియకుండా అజెండాలో అంశాలు పొందుపరిచారు - మున్సిపల్ కమిషనర్**

సమావేశం అనంతరం మున్సిపల్ కమిషనర్ చిత్తా రవిచంద్రారెడ్డి మీడియాతో మాట్లాడుతూ తనకు తెలియకుండా అజెండాలో అంశాలు పొందుపరిచారని, దీంతో తాను సమావేశాన్ని బాయ్ కాట్ చేశానని స్పష్టం చేశారు. ఈ నెల 22న మున్సిపల్ చైర్ పర్సన్ నుండి 29వ తేదీ సమావేశం నిర్వహించాలని ఆదేశాలు అందినట్లు తెలిపారు. తక్షణమే సంబంధిత విభాగాల కు చెందిన అంశాలను తయారుచేసి అజెండాలో పొందుపరచాలని అధికారులను ఆదేశించామన్నారు. కానీ తనకు తెలియకుండా అజెండాలో కొన్ని అంశాలను పొందుపరుస్తూ తన సంతకం లేకుండానే అజెండాను కౌన్సిల్ సభ్యు లకు పంపిణీ చేశారన్నారు ఈ విషయ మై చైర్ పర్సన్ సిసిని ప్రశ్నించగా నా కు తెలిసిన సమాచారం మేరకు అజెం డాను అందరికీ పంపించామని తన దృష్టికి తెచ్చారన్నారు. తనకు తెలియ కుండా తన సంతకం లేకుండా అజెం డాను ఎలా పంపిణీ చేస్తారని ప్రశ్నించినట్లు తెలిపారు. తనకు తెలియకుండా అజెండాను పంపిణీ చేసిన సీసీపై చర్యలు తీసుకునే నిమిత్తం ఆర్డీకి పంపినట్లు తెలిపారు. మున్సిపల్ సమావేశానికి మున్సిపల్ కమిషనర్ సెక్రటరీగా పనిచేస్తారని మున్సిపల్ చట్టాల పరిధిలో మున్సిపాలిటీ కి బాధ్యత వహిస్తారని కమిషనర్ తెలిపారు. అలాంటి కమిషనర్ కు అజెండా లోని అంశాలపై అనుమతి తప్పనిసరి అని అన్నారు కానీ తనకు తెలియకుండా ప్రిన్సిపల్ అజెండా తయారు కావడం దురదృష్టకరమన్నారు.



**3 అంశాలు మినహా ఆమోదం ౹- చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి**

కాగా ఈ విషయమై మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మిదేవి మాట్లాడుతూ మున్సిపల్ సమావేశాన్ని కొనసాగించామని 3 అంశాలు మినహా మిగిలిన అంశాలు ఆమోదించామని తెలిపారు. తనకు తెలియకుండా మున్సిపల్ కమిషనర్ తన సిసిని ఎందుకు వర్చారని అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పకుండా అర్ధాంతరంగా సమావేశం నుండి వెళ్లిపోవడం సరికాదన్నారు. ప్రతి నెల అందరికీ సాధారణ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఇలాగే వ్యవహరిస్తున్నారని అన్నారు. మున్సిపల్ కమిషనర్ సమావేశాన్ని బాయ్‌కాట్ చేసిన నేపథ్యంలో తిరిగి సమావేశాన్ని కొనసాగిస్తూ మున్సిపల్ అజెండాలో పొందుపరిచిన 22 అంశాలలో మూడింటిని వాయిదా వేస్తూ మిగతా అంశాలను కౌన్సిల్ ఆమోదం తెలిపినట్లు ప్రకటించారు.




## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయండి : ఎంపీ విజయ్ వసంత్

**పులివెందుల మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని తమిళనాడు రాష్ట్రం కన్యాకుమారి జిల్లా ఎంపీ విజయ వసంత్ అన్నారు. శనివారం పులివెందులలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2029లో జరిగే ఎన్నికలలో రాహుల్ గాంధీ ప్రధాని కావడం తధ్యమన్నారు. స్థానిక సంస్థల్లో కూడా కాంగ్రెస్ పార్టీ తరఫున అన్ని వార్డులోనూ పోటీ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి ఏఐసీసీ సెక్రెటరీ గణేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహులు సోమశేఖర్ పవన్ కుమార్ రెడ్డి శివ మోహన్ రెడ్డి. ధ్రువ కుమార్ రెడ్డి రామకృష్ణ ,కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు,



## కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని తనిఖీ చేసిన స్టేట్ టీం అధికారులు



గోపవరం, మేజర్‌న్యూస్: ఈనెల 17 వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరిగే కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే ఇంటింటి సర్వే తనిఖీ చేయడానికి స్టేట్ శాంపిల్ సర్వే అధికారి డాక్టర్ ఉషారాణి, వారి టీం అధికారులు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గాంధీనగర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రము తొట్టి గారి పల్లి, గోపవరం విచ్చేశారు. ఈ సందర్భంగా వారు కుష్టువ్యాధికి సంబంధించిన రికార్డులను, సర్వే ఎలా నిర్వహిస్తున్నారు అనేది పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కుష్టుఎయిడ్స్ టీబి అధికారి డాక్టర్ రవి బాబు మాట్లాడుతూ కుష్టు వ్యాధి ప్రారంభదశలో స్పర్శ లేని మచ్చలు లేదా పొడలు చర్మంపై కనిపిస్తాయని, చేతులు, కాళ్ల వేళ్ళు మొద్దు బారినట్లుగాను, తిమ్మిర్లు గాను కొందరిలో ముఖములోనూ చెవి తమ్మెల మీద కనుతులు ఏర్పడడం, నాడులు తిమ్మిర్లు గాను లావుగాను మారడం జరుగుతుంది. కుష్టు వ్యాధి మైకో బాక్టీరియం లేప్రే అనే సూక్ష్మ క్రిమి వలన వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్న వారిలో లక్షణాలు కనిపిస్తాయని ఆ క్రిమి చర్మం, నరాలను దెబ్బతీస్తుందని తెలిపారు. తొలి దశలోనే వ్యాధి లక్షణాలను గుర్తించి చికిత్స ఇప్పించినట్లయితే వ్యాధి తీవ్రతను తగ్గించడమే కాక అంగవైకల్యమును నివారించవచ్చును అన్నారు. 2027 నాటికి కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలని జీరో కేసు నమోదు కావాలనే ప్రభుత్వ లక్ష్యముతో ప్రతి ఇంటింటికి వెళ్లి అనుమానితులను గుర్తించి ఆరోగ్య కార్యకర్తలు చికిత్స అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంపుల్ సర్వే టీం డిప్యూటీ పారామెడికల్ అధికారులు రామకృష్ణ, సంజీవరెడ్డి, శ్రీనివాసులు, అశోక్ కుమార్, ఫిజియోథెరపిస్టు డాక్టర్ విక్టర్ మనోహర్ బద్వేల్ సెక్టార్ డిపిఎంఓ శంభు ప్రసాద్ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

### ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ అధికారిణి కోటేశ్వరి



వేంపల్లె, మేజర్‌న్యూస్: పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ 4 విభాగం అధికారిణి కోటేశ్వరి పిలుపునిచ్చారు. శనివారం గండిక్షేత్రంలోని పాపాగ్ని నదిలో పేరుకు పోయిన వ్యర్థాలు, చెత్తాచెదారాన్ని తొలగించారు. అనంతరం నది పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. అలాగే ప్రజలతో కలిసి పరిశుభ్రత, పర్యావరణం, విద్య యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సేవా కార్యక్రమం పట్ల గండి దేవస్థానం అధికారులు, గ్రామస్తులు ఎన్ఎస్ఎస్ విద్యార్థులను అభినందించారు.

## మైనార్టీలకు సముచిత స్థానం

### జనసేన ఇంఛార్జ్ డా.హరీష్



వేంపల్లె, మేజర్‌న్యూస్: మైనార్టీ వర్గాలకు జనసేన పార్టీలో క్రియాశీలక సముచిత స్థానం కల్పనకు కృషి చేస్తున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ డా.హరీష్ వెల్లడించారు. ఆ మేరకు శనివారం విజయవాడలోని కేంద్ర కార్యాలయంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాం తాళ్లూరిని కలిశారు. అనంతరం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషితో పాటు అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ముందుకు వెళ్లాలని చర్చించారు. అలాగే పులివెందుల నియోజకవర్గంలో మైనారిటీ లకు పెద్ద పీట వేస్తూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో, పార్టీ విభాగాల్లో స్థానం కల్పించే దిశగా అధిష్టానం సమాయత్తం చేస్తున్నట్లు డా.హరీష్ తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి అధిష్టానం ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. విశ్వసనీయ సమాచారం మేరకు జనసేన పార్టీలోకి ముస్లిం మైనార్టీ సోదరులు చేరేందుకు మొగ్గు చూపుతున్నారని, వీరందరూ పార్టీలోకి ఎల్లవేళలా ఆహ్వానితులే అన్నారు.

## లింగ సమానత్వం సాధించుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండలంలోని స్త్రీశక్తి భవనంలో లింగ సమానత్వం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి మాట్లాడుతూ సమాజంలో లింగ సమానత్వం సాధించుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా లింగ సమానత్వం కొరకు పలు సూచనలు చేసారు.ఈ సమావేశం అనంతరం ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కొండారెడ్డి , ఏపీఎం వీరాంజనేయులు, సిడిపిఓ జమీలబీ మరియు సి సి లు, స్వయం సహాయక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో వ్యాధులను గుర్తించండి డిప్యూటీ డీఎంహెచ్ఓ ఖాజామొద్దీన్



పులివెందుల, మేజర్‌న్యూస్: క్షేత్రస్థాయిలో వ్యాధులను గుర్తించే విధంగా ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పనిచేయాలని డిప్యూటీ డిఎంహెచ్వో కాజా మొయినుద్దీన్ అన్నారు. కిల్కారి వ్యాధి పట్ల గర్భవతులు బాలింతలు చిన్నపిల్లలువ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించి వారిచ్చే సూచనలు తప్పనిసరిగా ఆచరించాలన్నారు. కేసులు ఉంటే వెంటనే నమోదు చేయాలన్నారు ప్రతి ఒక్కరు ఈ సర్వే కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాలన్నారు ఎలాంటి క్యాన్సర్ కేసులు సమాజంలో లేకుండా ప్రతి ఒక్కరూ విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఎలాంటి మరణాలు సంభవించకుండా క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతిరోజూ సర్వే నిర్వహించాలన్నారు అనంతరం వైద్యురాలు స్నేహ ప్రత్యూష మాట్లాడుతూ ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు ప్రతిరోజు గ్రామీణ ప్రాంతాల్లోకి వెళ్లి వ్యాధులు పట్ల అవగాహన కల్పించాలన్నారు. తప్పనిసరిగా వ్యాధులతో ఉన్న వారి వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలన్నారు ఈకార్యక్రమంలో డిప్యూటీహెచ్ఈఓ ప్రసన్న లత. ఆరోగ్య విద్యా విస్తరణ అధికారిని రమణమ్మ ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మంచి ఫలితాలతో ఉన్నత స్థాయికి చేరుకోవాలి

### ఘనంగా హెచ్ఎం పదవి విరమణ వీడ్కోలు



వేంపల్లె, మేజర్‌న్యూస్: వచ్చే పదోతరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి, ఉన్నత స్థాయికి చేరుకోవాలని హెచ్ఎం శివమునెమ్మ ఆకాంక్షించారు. శనివారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో హెచ్ఎం శివమునెమ్మ పదవి విరమణ వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఇంఛార్జీ హెచ్ఎం శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికీ పదవి విరమణ తప్పదని, శివమునెమ్మ తన 43 ఏళ్ల సుదీర్ఘ కాలంలో ఉపాధ్యాయ సేవలు ఎంతో గొప్ప కార్యమన్నారు. ఆమె సేవలు ఎన్నటికీ మరవలేనివని కొనియాడారు. అలాగే శివమునెమ్మ మాట్లాడుతూ దాదాపు మూడేళ్ల పాటు ఈ పాఠశాలలో హెచ్ఎంగా సేవలు అందించే భాగ్యం కలిగిందని, చాలా సంతోషంగా ఉందన్నారు. సిబ్బంది, విద్యార్థులు పరస్పర చక్కని సహకారం అందించారని, పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల సిబ్బంది ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ ఉత్తమ విద్యార్థులను సమాజానికి అందించాలని ఆకాంక్షించారు. పదవి విరమణ సందర్భంగా ఎన్సిసి, స్కౌట్ విద్యార్థులు, సిబ్బంది పూల జల్లులతో ర్యాలీ నిర్వహించారు. అలాగే శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు కదిలిన యంత్రాంగం

### హుండీ దొంగలపై గ్రామస్తుల ఫిర్యాదు
### మఠంసిబ్బందిని విచారించిన పోలీసులు

బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: పోలేరమ్మ హుండీల లెక్కింపులో అవకతవకలపై గ్రామస్తులు శుక్రవారం ఫిర్యాదు చేశారు దీంతో ఆలయ సిబ్బందిని శనివారం బ్రహ్మంగారిమఠం పోలీస్ స్టేషన్లో విచారించారు హుండీల లెక్కింపులో భాగంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి బ్రహ్మంగారి ఆలయం నివాస గృహము పోలేరమ్మగుడి వద్ద హుండీలను లెక్కిస్తుంటారు అందులో భాగంగా ఈనెల 11వ తేదీన పోలేరమ్మ గుడి హుండీలనులెక్కిస్తుండగా హుండీ తాళం పగలగొట్టి ఉండటం వీడియో వైరల్ కావడంతో ఈ గుడుపుటాని వెలుగులోకి వచ్చింది. ప్రతి మూడు నెలలకు ఒసారి పోలేరమ్మ గుడి హుండీ ద్వారా రెండు నుంచి 3 లక్షలు ఆదాయం వచ్చేది. 11వ తేదీన లెక్కింపులో 52,000 మాత్రమే ఆదాయం రావటం తో ఉండి తాళం పగలగొట్టి ఉంటారని భక్తుల్లో చర్చ మొదలైంది. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు అధికారులు సిబ్బంది కలిసి చప్పుడు సమస్యను మసి పూసి మారేడు కాయ చేసే వారు పోలీసులులోతుగా విచారిస్తే హుండీ దొంగలు దొరుకుతారని బ్రహ్మంగారి భక్తులు పేర్కొంటున్నారు.

## రక్షణతో కూడిన జీవితం ముఖ్యం

### రహదారిపై బాధ్యతాయుతమైన ప్రయాణం చేయండి
### పెండ్లిమర్రి ఎస్.ఐ. మోహన్ కుమార్ గౌడ్. ప్రిన్సిపల్ ఇందిర




పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ జూనియర్ కళాశాల పెండ్లిమర్రి ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్‌లో భాగంగా శనివారం రోడ్డు భద్రత పైన అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు "రోడ్డు భద్రత మనందరి బాధ్యత" నినాదనలు పాటించి ప్రాణాలను కాపాడుకోండి అని ప్ల కార్డ్‌లతో స్లో గన్స్ ఇచ్చారు. విద్యార్థులు వినూత్నంగా హెల్మెట్ ధరించి ఇంటికి సురక్షితంగా చేరండి అని ప్రదర్శనలు చేశారు. ఎన్ఎస్ఎస్ పిఓ రాజగోపాల్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సి.ఐ. మోహన్, ఎస్సై మోహన్ కుమార్ గౌడ్ పాల్గొని సురక్షితమైన గమ్యం కోసం బాధ్యతాయుతమైన డ్రైవింగ్ చేయండి అని హితబోధ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఇంద్ర గారు పాల్గొని సేఫ్టీ అండ్ ఫస్ట్ లైఫ్ ఫస్ట్ అని సందేశమిచ్చారు.

## విలువలతో మెలగండి విద్యార్థులు విలువలతో మెలగాలి



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్: మానవతా విలువలతో మెలగాలని పులివెందుల మానవత స్వచ్ఛంద సేవాసంస్థ చైర్మన్ డివి.కొండారెడ్డి అన్నారు. సింహాద్రిపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్ అధ్యక్షతన శనివారము జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు .విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించడం పై జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కుటుంబము సమాజము పట్ల మంచి దృక్పథము కలిగి ఉండాలన్నారు .ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్ ,మానవత కన్వీనర్ బీవీ కృష్ణారెడ్డి ,అధ్యక్షులు జి చంద్రశేఖర్ రెడ్డి ,కార్యదర్శి ఎం విశేషయ్యలు మాట్లాడుతూ విద్యార్థులు నైతిక ,మానవీయ విలువలు కలిగి ప్రవర్తించినప్పుడే ఉత్తమ సమాజ నిర్మాణము జరుగుతుందన్నారు. సమావేశములో పద్మనాభరెడ్డి, సూర్యచంద్రారెడ్డి, సోమశేఖరరెడ్డి, బి.శైలజ, జయ ప్రకాశ్ రెడ్డి, భగీరథ తదితరులు కూడా ప్రసంగించారు. విద్యార్థుల నైతిక విలువలు అనే అంశముపై మానవత ఆధ్వర్యంలో నిర్వహించిన వక్తృత్వపు పోటీల్లో ప్రథమ ,ద్వితీయ స్థానాలలో విజేతలుగా నిలిచిన తెలుగు మీడియం విద్యార్థులు పి భాగ్యలక్ష్మి, ఏ బిందు, ఇంగ్లీష్ మీడియానికి చెందిన కె. అభినయశ్రీ, టి.లాస్యలహరిలకు మెమొంటోలతో పాటు పైళ్లను కూడా మానవత సంస్థ ప్రధానము చేసింది .కార్యక్రమములో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూలోని సివిల్ డిపార్ట్మెంట్‌లో రేవిట్ స్ట్రక్చర్స్ వర్కుషాప్



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని జేఎన్టీయూ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ డిపార్టుమెంటు నందు గత సోమవారం నుండి 24వ తేదీ నుండి 29వ తేదీ శనివారం వరకు అరురోజులు పాటు సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు బిల్డింగ్ మోడల్స్ డిజైన్ చేసి 3D సాఫ్ట్వేరర్ ప్రోగ్రాం అయినా రేవిట్ స్ట్రక్చర్స్ ను ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఫాకల్టీ ట్రైనర్ అయిన . ప్రవల్లిక శిక్షన ఇవ్వడం జరిగింది. ఈ వర్క్ షాప్ గురించి కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫసర్ విష్ణు వర్ధన్ మాట్లాడుతూ బిల్డింగ్ నిర్మాణం నమూనా కి సంబందించిన ఇలాంటి వర్క్ షాప్ సమాచారం తో విద్యార్థులకు మంచి జాబ్స్ వచ్చే అవకాశం ఉంది అని అన్నారు. అలాగే వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫసర్ శేష మహేశ్వరమ్మ మాట్లాడుతూ సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఇలాంటి వర్క్ షాప్ సాఫ్ట్వేర్ కోర్సులును నేర్చుకోవడం వలన వ విద్యార్థులు ప్రతిభని మెరుగుపరుచుకోవచ్చు అని తెలిపారు. మరియు సివిల్ విభాగాధిపతి ప్రొఫసర్ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమస్త అయిన APSSDC వారు కలిపించే ఇలాంటి వర్క్ షాప్ ను విద్యార్థులు అందరు చక్కగా వినియోగించుకున్నారు అని అన్నారు. అదే విదంగా ఈ కార్యక్రమం లో వర్క్ షాప్ కోఆర్డినేట్రర్ డాక్టర్ జి. శివనాథరెడ్డి,ఇంచార్జ్ బి. దిలీప్ కుమార్ రెడ్డి మరియు ఇతర ఫాకల్టీ సభ్యులు ఎన్. మురళి మోహన్ ,బి. ఎల్.నిరంజన్ రెడ్డి,ఎన్.మాధవరెడ్డి,ఎస్.జ్యోతిర్మయి విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధ్యం

## జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ప్రవీణ్



**చెన్నూరు మేజర్‌న్యూస్:** ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకరమైన పంటలతో పాటు అధిక దిగుబడులు సాధ్యమవుతాయని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ ప్రవీణ్ తెలిపారు.మండలంలోని గుర్రంపాడులో శనివారం రైతులకు కషాయాలు, ద్రవ జీవామృతం తయారీ విధానం మరియు ప్రకృతి వ్యవసాయ విధానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో ద్రవ జీవామృతం వాడటం ద్వారా భూమిలో సూక్ష్మజీవులు వేగంగా పెరిగి పంటలు ఏపుగా ఎదుగుతాయని చెప్పారు. అలాగే చీడపీడలను తట్టుకునే శక్తి పెరిగి వేరుశాతం బాగా అభివృద్ధి చెందుతుందని వివరించారు.రసాయన ఎరువులు, విషపదార్థాలు విచ్చలవిడిగా వాడటం వల్ల భూమి సారవంతత తగ్గి దిగుబడులు పడిపోతున్నాయని రైతులకు తెలిపారు.ప్రకృతి వ్యవసాయ విధానాల్లో పంటలు పండిస్తే భూమి సారం పెరిగి అధిక దిగుబడులు లభిస్తాయని అన్నారు.అనంతరం వ్యవసాయ సహాయకులు సునీల్ రైతులకు కషాయాలు,ద్రావణాల తయారీ విధానం వాటి ప్రయోజనాలను వివరించారు. యూనిట్ ఇన్‌చార్జ్ వెంకటయ్య జీవామృతం, బీజామృతం తయారీ విధానం మరియు వాటి ఉపయోగాలను రైతులకు తెలియజేశారు. ఉప్పరపల్లె విఓటియుఐసిఅర్‌పి ప్రతినిధి చిన్ననరసింహులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# మానవత సంస్థ చేయూత




**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురానికి చెందిన బసవరాజు పురుషోత్తమరావుకు పులివెందుల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ 6,000 రూపాయలను ఆర్థిక సాయంగా అందించింది . వయో వృద్ధుడు అయిన పురుషోత్తమరావు ఆయన కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితిని గమనించి మానవత ఈసాయము చేసింది .మానవత చైర్మన్ దేవి రెడ్డి కొండారెడ్డి ,కన్వీనర్ బి వి కృష్ణారెడ్డి ,అధ్యక్షులు జి చంద్రశేఖర్ రెడ్డి ,కార్యదర్శి యంవి .శేషయ్య, గౌరవ కుటుంబ సభ్యులు సోమశేఖర రెడ్డి ,సూర్యచంద్రారెడ్డి శనివారము సింహాద్రిపురం లో ఉన్న ఆయన స్వగృహానికి వెళ్లి ఆరువేల రూపాయల ను చెక్కు రూపేనా అందజేశారు .మానవత చేసిన ఆర్థిక సహాయానికి కుటుంబ సభ్యులు హర్షము వ్యక్తం చేశారు.

# అరటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : ఏపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి

**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** కడప జిల్లా, చింతకొమ్మదిన్నె మండలం,నాగిరెడ్డిపల్లి, గూడ వాండ్ల పల్లెలలో శనివారం నాడు నష్టపోయిన అరటి తోటలను ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. ప్రభాకర్ రెడ్డి, కడప జిల్లా రైతు సంఘం ప్రతినిధి బృందంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, మూడు నెలలుగా అరటిపంటను విక్రయించుకోలేక రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని వ్యాఖ్యానించారు.అరటికాయలకు వ్యాపారస్తులు రాకపోవడంతో తోటలంతా మాగిపోయాయని, మార్కెటింగ్ సౌకర్యం కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ధ్వజమెత్తారు. లక్షలాది రూపాయల నష్టం రైతులపై పడుతున్నప్పటికీ అధికారాలు చోద్యం చూస్తున్నాయని ఆరోపించారు.రైతుల ఖర్చుల గురించి మాట్లాడుతూ, ఒక ఎకరానికి 1.20 లక్షల నుండి 1.50 లక్షల వరకు వ్యయం చేయాల్సి వస్తుందని, ఆరటి పంటను సంవత్సరం పొడవునా పిల్లలను చూసుకున్నట్లే పర్యవేక్షించాల్సి ఉంటుందని తెలిపారు. ధరల పతనం పై ఫిర్యాదు చేస్తూ, అరటికాయల ధర రూ.22 వేల నుండి రూ.2 వేలకే పడిపోవడంతో రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో రైతులు అరటి తోటలను దున్నివేస్తున్నారన్నారు.నష్టపరిహారం, మద్దతు ధరలపై ప్రభుత్వాలు అత్యవసర చర్యలు తీసుకోవాలని కోరుతూ, నష్టపోయిన అరటి రైతులను ప్రభుత్వం ఆదుకుని, టన్నుకు కనీస మద్దతు ధర రూ.15,000 ప్రకటించాలి అని డిమాండ్ చేశారు. అలాగే, మార్కెటింగ్ సౌకర్యాలు, శీతల గిడ్డంగుల ఏర్పాటు, వ్యవసాయ సబ్సిడీలు వెంటనే అందించాల్సిన అవసరం ఉందన్నారు. అరటి ఎగుమతుల కోసం కేంద్ర ప్రభుత్వం ఇతర దేశాలతో ఒప్పందాలు కుదుర్చుకుంటే రైతులకు పెద్దగా ఉపయోగం ఉంటుందని సూచించారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారులు తక్షణమే పంట నష్టం అంచనా వేసి పరిహారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ పర్యటనలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి. దస్తగిరి రెడ్డి, స్థానిక అరటి రైతులు సదానంద రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మీ డబ్బు మీ హక్కు మంచి అవకాశం

## అన్ క్లైమ్ డిపాజిట్లపై అవగాహన కార్యక్రమం
## కెనరా బ్యాంక్ మేనేజర్ టి. సురేష్

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** అన్ క్లెయిమ్ డిపాజిట్లకు మీ డబ్బు మీ హక్కు ద్వారా పరిష్కార మార్గం దొరికిందని ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కెనరా బ్యాంక్ మేనేజర్ టి సురేష్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలో ఉన్న కెనరా బ్యాంక్ లో బ్యాంక్ ఖాతా వినియోగదారులకు అన్ క్లైమ్ డిపాజిట్ల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గత పది ఏళ్ల పైబడి డిపాజిట్లు ఉంటే వాటిని ఇప్పుడు వారి వారసులు తీసుకోవడానికి ఆర్బిఐ ఒక మంచి అవకాశం కల్పించిందని అన్నారు.ప్రజలకు తమ బ్యాంకుల్లో ఉన్న నిల్వలను తిరిగి పొందేందుకు ఇది అపూర్వమైన అవకాశం అని పేర్కొన్నారు. కుటుంబ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డ్ వారి పూర్తి వివరాలు తీసుకొని ఒక లేఖ పూర్వకంగా బ్యాంకును సంప్రదించగలిగితే ఆర్బిఐ ద్వారా డిపాజిట్ నో తిరిగి వారి కుటుంబ సభ్యులు పొందడానికి ఆర్బిఐ అవకాశం కల్పించిందని సూచించారు. సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ గోవర్ధన్ మాట్లాడుతు ప్రస్తుతం డిపాజిట్ చేయదలచిన వారు తప్పనిసరిగా మీ అకౌంట్ కు నామినిని పెట్టుకోవలసి ఉంటుందని ఒకవేళ నామినిని పెట్టకపోతే పది సంవత్సరాల వరకు ఎలాంటి లావాదేవీలు జరగకపోతే ఆ నగదు డిఈఎఫ్ జమ చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీజీబీ ఫీల్డ్ అధికారి, బ్యాంకు సిబ్బంది సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ సి.రూప పాల్గొన్నారు.



# గంజాయి విక్రయాలకు అడ్డుకున్నందుకు హత్య చేయడం దుర్మార్గం

## పెంచలయ్య ను హత్య చేసిన ఆగంతకులను కఠినంగా శిక్షించాలి

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** యువత గంజాయి,డ్రగ్‌కు బానిసలు కావద్దని, చెడు వ్యాసానాలకు గురై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని తన ఆటపాటలతో యువతను చైతన్యం చేస్తున్న డివైఎఫ్ఐ నెల్లూరు నగర నాయకులు పెంచలయ్యను కిరాతకంగా హత్య చేసిచంపిన కిరాయి గుండాలను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ)బద్వేలు పట్టణ కమిటి ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద గల భగత్ సింగ్ సర్కిల్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాని ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, సిఐటియు జిల్లా కార్యదర్శి కె. నాగేంద్రబాబులు మాట్లాడుతూ.... నెల్లూరు జిల్లాలోని డివైఎఫ్ఐ నగర నాయకులు ప్రజానాట్యమండలి రూరల్ కార్యదర్శి కె.పెంచలయ్య ను కిరాయి గుండాలు, గంజాయి విక్రయ ముఠా సభ్యులు దారుణంగా హత్యకు చేయడం అమానుసమని,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లాలో గంజాయి విక్రయాలను అడ్డుకుంటామని డ్రగ్స్ అంతం చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని పత్రికలకు ప్రకటనలు విడుదల చేస్తున్నారే తప్ప ఆ దిశగా పోలీస్ శాఖ పనిచేస్తున్న దాఖలాలు కనిపించడం లేదన్నారు. ప్రతినిత్యం ఏదో ఒకచోట గంజాయి, డ్రగ్స్ సేవించి యువత రోడ్లపై తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు సోషల్ మీడియాలో కథనాలు ప్రచురితం అవుతూనే ఉన్నాయని, ఇప్పటికైనా పోలీస్ యంత్రాంగం స్పందించి జిల్లాలో గంజాయి డ్రగ్స్ విక్రయాలను అడ్డుకునేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని గంజాయి అమ్ముతున్న ముఠా నాయకులను తక్షణమే అరెస్టు చేసి వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పెంచలయ్య హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్ కె ఆదిల్ రూరల్ అధ్యక్షులు ముడమాల ఓబుల్ రెడ్డి బద్వేల్ పట్టణ ఉపాధ్యక్షులు యువరాజు, నాగేంద్ర సహాయ కార్యదర్శులు సుధాకర్, భాష దళిత నాయకులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.




# కాటసాని వెంకట్ రెడ్డికి నాగార్జునరెడ్డి ఘన సన్మానం

## ఉన్నంతలో పదిమందికి సహాయం చేయాలనే తపన

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీకృష్ణ శారద డిగ్రీ కళాశాలలో పోరుమామిళ్ల మండలం తోకలపల్లి గ్రామానికి చెందిన కాటసాని వెంకట్ రెడ్డికి వారు చేస్తున్న సామాజిక సేవ కార్యక్రమాలను గుర్తించి హైదరాబాదు రవీంద్ర భారతిలో డాక్టర్ రేట్ ఇచ్చినందున శనివారం మాజీ పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగార్జునరెడ్డి మాట్లాడుతూ కాటసాని వెంకట్ రెడ్డి సామాన్య రైతు కుటుంబంలో పుట్టి 21 సంవత్సరాలు ఆర్మీలో పని చేయడం జరిగిందన్నారు. గత 12 సంవత్సరాలుగా శ్రీరామ సేవా సమితిని స్థాపించి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ పేద విద్యార్థిని, విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు తదితర వస్తువులు ఇవ్వడం, అలాగే దేవాలయ నిర్మాణాలకు సహాయం చేయడం జరిగిందన్నారు. కరోనా సమయంలో మందులు,నిత్యవసర వస్తువులు,కూరగాయలు పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. తనకున్నంతలో పదిమందికి సహాయం చేయాలన్న తపనతో ఆయన సేవలను గుర్తించి వెంకట్ రెడ్డిని సన్మానించడం జరిగిందని తెలిపారు. ఇటువంటివారు ప్రజలకు నిస్వార్థంగా పనిచేయడం చాలా అరుదుగా ఉంటారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కృష్ణ శారద డిగ్రీ కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## కలసపాడు నుండి విజయవాడకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి

### ఆర్య వైశ్యసంఘం ప్రతినిధులు



**కలసపాడు:మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ కడప జిల్లాలోని బద్వేలు నియోజక వర్గం కలసపాడు నుండి రాష్ట్ర రాజధాని కేంద్రమైన అమరా వతి,కి బస్ సౌకర్యం కొరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కడప రీజియన్ ఆఫీసులో కలసి కడప రీజియన్ మేనేజర్ . టీ.గోపాల్ రెడ్డి ని ఆర్యవైశ్య సంఘం సభ్యులు భవనాసి యల్లయ్య, తుమ్మలపెంట శ్రీహరి, తుమ్మల పెంట శివకుమార్ ,తుమ్మలపెంట జనార్ధన్ లు కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీఎస్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్,టీ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఏర్పాటు చేసిన బస్ ను సక్రమంగా ప్రయాణికులు ఈప్రాంత ప్రజలు వినియోగించు కోలేక పోయారని,మరోసారి ప్రయాణికులకు భద్రత కల్పించండము కోసం రెండవ దఫా బస్ సౌకర్యం కల్పించడం జరుగు తుందనీ ప్రజలు ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీ. యస్. ఆర్టీసీ రీజనల్ మేనేజర్ రాజగోపాల్ రెడ్డి తెలిపారు. కలసపాడు నుండి విజయవాడ కు ప్రత్యేకంగా వేసిన బస్ అయితే కలెక్షన్ ల గురించి ఆలోశిస్తున్నారు వివిధ డిపోల నుంచి పోరుమామిళ్ల నుండి కొమరోలు మీదుగా ఏడు బస్ సర్వీసులలో ఒక్క బస్ ను మాత్రమే వయా కలసపాడు గిద్దలూరు మీదుగా రాకపోకలు సాగిస్తున్నామని. దీనికి కొన్ని రోజులలో పరిశీలించి చేయగలమని రీజినల్ మేనేజర్ రాజగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కడప రీజియన్ మేనేజర్ రాజగోపాల్ ను కలసిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు భవణాసి ఎల్లయ్య,తుమ్మల పెంట శివకుమార్,జనార్దన్ పాల్గొన్నారు.

## ప్రాంతీయ సదస్సును జయప్రదం చేద్దాం



**వేంపల్లె మేజర్‌న్యూస్:** రాయలసీమ ప్రాంతీయ సదస్సును జయప్రదం చేద్దామని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామాంజనేయులు పిలుపునిచ్చారు. శనివారం ఆ సంఘం నాయకులతో కలిసి సంబంధిత కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తమ కార్మిక బోర్డును పునరుద్ధరించి, పలు సమస్యల పరిష్కారం చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారన్నారు. అయితే 18 నెలలు గడుస్తున్నా సంక్షేమ బోర్డు చైర్మన్‌ని మాత్రమే నియమించి, పెండింగ్ సమస్యలు పరిష్కారించలేదని వాపోయారు.తమ బోర్డు కార్మికులకు హక్కుగా రావాల్సిన సంక్షేమ పథకాల కోసం దాదాపు 50 వేలకు పైగా క్లయిమ్స్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సంఘం వేంపల్లె అధ్యక్షుడు దస్తగిరి, ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, చలపతి, సహాయ కార్యదర్శి సిద్దయ్య, కోశాధికారి బుజ్జి, నాయకులు శీను, మల్లికార్జున, టోపివలి పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు



**కలసపాడు మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన కలసపాడులో సగిలేరు నది ఒడ్డున ఉన్న ఎస్పీజి పరిశుద్ధ పేతురు పరిశుద్ధ పౌలు దేవాలయ 138 వ వార్షికోత్సవం సందర్భంగా విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటామని ఎస్పీడీసీఎల్ ఏఇ వెంకట మహేష్ తెలిపారు. శనివారం ఆయన తన సిబ్బందితో ఎస్పీజీ చర్చిని సందర్శించారు. ట్రాన్స్కో సిబ్బంది చర్చి కమిటీతో పలు అంశాలపై చర్చించారు. విద్యుత్ తీగల్లో అతుకులు లేకుండా చూసుకోవాలన్నారు. చర్చి తిరునాళ్ళు పూర్తయ్యే వరకు విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు అదనంగా 100 కేవీ విద్యుత్ నియంత్రికను సిద్ధం చేశామన్నారు. డీనరీ చైర్మన్ రెవరెండ్ మద్దెల ఆనంద్ కుమార్, రెవరెండ్ సింగమల ఆశిష్ గాబ్రియేల్ బత్తుల కిషోర్, పెద్దిటి సైమన్, కలసపాటి రత్నరాజు, పల్లవోలు కమలాకర్, పబ్బతి ప్రసన్న కుమార్, కారు జె ప్రవీణ్ కుమార్, మానం శ్రీనివాసులు, సిబ్బంది ఇండ్ల రవి కుమార్, ఇండ్ల జనార్ధన, జయరాములు తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపునకు ఇంటింటి సర్వే

**గోపవరం మేజర్‌న్యూస్ :** ఈనెల 17 వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరిగే కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే ఇంటింటి సర్వే తనిఖీ చేయడానికి స్టేట్ శాంపిల్ సర్వే అధికారి డాక్టర్ ఉషారాణి గారు మరియు వారి టీం అధికారులు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గాంధీనగర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రము తోట్టి గారి పల్లి మరియు గోపవరం విచ్చేశారు. ఈ సందర్భంగా వారు కుష్టువ్యాధికి సంబంధించిన రికార్డులను, సర్వే ఎలా నిర్వహిస్తున్నారు అనేది పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కుష్టుఎయిడ్స్ టీబి అధికారి డాక్టర్ రవి బాబు గారు మాట్లాడుతూ కుష్టు వ్యాధి ప్రారంభ దశలో స్పర్శ లేని మచ్చలు లేదా పొడలు చర్మంపై కనిపిస్తాయని, చేతులు మరియు కాళ్ల వేళ్ళు మొద్దు బారినట్లుగాను, తిమ్మిర్లు గాను కొందరిలో ముఖములోనూ చెవి తమ్మెల మీద కనుతులు ఏర్పడడం, నాడులు తిమ్మిర్లు గాను లావుగాను మారడం జరుగుతుంది. కుష్టు వ్యాధి మైకో బాక్టీరియం లేప్రే అనే సూక్ష్మ క్రిమి వలన వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్న వారిలో లక్షణాలు కనిపిస్తాయని ఆ క్రిమి చర్మం మరియు నరాలను దెబ్బతీస్తుందని తెలిపారు. తొలి దశలోనే వ్యాధి లక్షణాలను గుర్తించి చికిత్స ఇప్పించినట్లయితే వ్యాధి తీవ్రతను తగ్గించడమే కాక అంగవైకల్యమును నివారించవచ్చును అన్నారు. 2027 నాటికి కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలని జీరో కేసు నమోదు కావాలనే ప్రభుత్వ లక్ష్యముతో ప్రతి ఇంటింటికి వెళ్ళి అనుమానితులను గుర్తించి ఆరోగ్య కార్యకర్తలు చికిత్స అందజేస్తారని తెలిపారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ ప్రభుత్వ ఆసుపత్రులలోనూ కుష్టు వ్యాధికి సంబంధించిన మందులు ఉచితంగా లభిస్తాయని చెప్పారు.కావున ఈ అవకాశంను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంపుల్ సర్వే టీం డిప్యూటీ పారామెడికల్ అధికారులు రామకృష్ణ, సంజీవరెడ్డి, శ్రీనివాసులు, అశోక్ కుమార్ మరియు ఫిజియోథెరపిస్టు డాక్టర్ విక్టర్ మనోహర్ బద్వేల్ సెక్టార్ డిపిఎంఓ శంభు ప్రసాద్ పాల్గొన్నారు.



# పులివెందుల మున్సిపాలిటీకి ఒక్క రూపాయి నిధులు ఇవ్వని ప్రభుత్వం

### పులివెందుల మున్సిపాలిటీకి రెండున్నర కోట్ల రూపాయలు ఎంపీల నిధులు - మున్సిపల్ చైర్మెన్ వరప్రసాద్





**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మున్సిపాలిటీకి చంద్రబాబు నాయుడు ఒక్క రూపాయి కూడా నిధులు విడుదల చేయలేదని, పులివెందుల మున్సిపాలిటీకి కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిదని, మున్సిపాలిటీలోని సామాన్యప్రజలపై భారం లేకుండా చూడాలని..పన్నులను పెంచి ఇబ్బందులకు గురిచేయవద్దని, మున్సిపాలిటీకి సకాలంలో పన్నులు చెల్లించాలని, మున్సిపల్ చైర్మెన్ వరప్రసాద్ పేర్కొన్నారు. శనివారంస్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్ లోమున్సిపల్ కమీషనర్ రాముడు అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వంచారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్మెన్ వరప్రసాద్ తోపాటు మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ హాఫిజ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ ఐ ఎజెండా చదివి వినిపించారు. అనంతరం మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఆధాయం పెరిగే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సకాలంలో ఇంటిపన్నులు, నీటి పనులు, ఇతర పన్నులను చెల్లించే విధంగ చూడాలన్నారు. సామాన్య ప్రజలపై భారంలేకుండా చూడాలన్నారు. అమాంతంగా ఇన్నుపన్నులు 33శాతం జీఎస్టీ తగ్గిస్తామని చెప్పి పెంచితే ఇబ్బందులు పడుతారన్నారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలనుఎప్పటికప్పుడుపరిష్కరించాలన్నారు. మున్సిపల్ అధికారులు వార్డుల్లో సమస్యలు ఉంటేఆవార్డులోనికౌన్సిలర్కుతెలియజేయలన్నారు. యూజీడీ సమస్యలు లేకుండా చూడాలన్నారు. పగిలిపోయిన యు జి డి మూతలను ఏర్పాటు చేయాలన్నారు. వీధిలైట్ల నిర్వహణ చేపట్టాలన్నారు. మంచినీటి సమస్యతలెత్తకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పులివెందుల పట్టణంలో మూడు రోడ్లు కమిటీ భవనానికి సంబంధించి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ల చోరువతో పులివెందుల మున్సిపాలిటీకి ఎంపీల నిధుల కింద రెండున్నర కోట్ల రూపాయలు ప్రత్యేక నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. అలాగే పులివెందుల మున్సిపాలిటీలో 1985 సంవత్సరం నుంచి అనధికార ప్లాట్లను రెగ్యులర్ చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు. అనధికార ప్లాట్లు క్రమబద్ధీకరణ చేసేందుకు ఇప్పటికే 125 దరఖాస్తులు వచ్చాయని, దానివల్ల మున్సిపాలిటీకి దాదాపు కోటి రూపాయలు ఆదాయం లభించిందన్నారు. ఇంకనూ రెగ్యులరేషన్ చేసుకొని ప్రజలు రెగ్యులర్ చేసుకొని మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. గతంలో రెండుసార్లు మున్సిపాలిటీకి అవార్డులు రావడం జరిగిందన్నారు. జగనన్న కాలనీ కి సంబంధించిన లబ్ధిదారులు కట్టిన 35 వేల రూపాయలు డబ్బులు మున్సిపాలిటీలోనే ఉన్నాయని ఎవరు అపోహ పడవద్దని ఆయన అన్నారు. లబ్ధిదారులు కట్టిన డబ్బులు మున్సిపాలిటీలో 9 కోట్ల 58 లక్షల రూపాయలు మున్సిపల్ అకౌంట్ లో ఉన్నాయన్నారు.ఈసారి కూడా మున్సిపాలిటీకి అవార్డు వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మూలిమహేశ్వర్ రెడ్డి బ్రాహ్మణపల్లె గ్రామంలో స్మశానం వెళ్లే రహదారిలో నాలుగు కరెంటు స్తంభాలు రోడ్డులో అడ్డంగా ఉన్నాయని వాటిని తొలగించి పక్కకు వేయాలని కోరారు. హౌసింగ్ లో గత ప్రభుత్వంలో ఎనిమిది వేల ఇండ్లు లబ్ధిదారులకు ఇచ్చారని చెప్పడం జరిగిందని కానీ ఇప్పుడు హౌసింగ్ అధికారులు 6000 మాత్రమే శాంక్షన్ అయ్యా అనడం ఏమిటని, మిగతా ఇల్లు ఎక్కడికి వెళ్లాయని ప్రశ్నించారు. వెంటనే చైర్మన్ వరప్రసాద్ సంబంధిత అధికారికి సిఫారసు చేసి వెంటనే కరెంటు స్తంభాలు పక్కకు మార్చాలని తెలిపారు. హౌసింగ్ అధికారి మాట్లాడుతూ 8000 ఇల్లు శాంక్షన్ కావడం వాస్తవమేనని, అందులో మరణించిన వారివి ఊర్లో లేని వారివి, గతంలో ఇండ్లు తీసుకున్న వారివి పోను మిగిలిన వారికి ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి పులివెందుల పట్టణంలో గత ప్రభుత్వంలో ఏర్పాటుచేసిన బస్సు షెల్టర్లలో కరెంటు లేక ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, గతంలో వెలుగుతున్న లైట్లు ఇప్పుడు ఎందుకు వెలగడం లేదని ఆయన అధికారులను ప్రశ్నించారు. వెంటనే చైర్మన్ స్పందిస్తూ ఆర్టీసీ అధికారులతో మాట్లాడి లైట్లు వెళ్లకుండా పోవడానికి కారణాలు తెలుసుకొని త్వరితగతిన సమస్యను పరిష్కరింప చేస్తామన్నారు. ఇంకా వార్డులలో ఏవైనా సమస్యలు నెలకొని ఉంటే వెంటనే కౌన్సిలర్లు దృష్టికి తీసుకొస్తే, వారు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి మీ సమస్యల పరిష్కరింప చేస్తారన్నారు. అధికారులు కౌన్సిలర్లకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు

## సైబర్ క్రైమ్, శక్తి యాప్‌పై అవగాహన




**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్, డిజిటల్ అరెస్ట్, బాల్య వివాహాలు, మహిళా, రోడ్డు బధ్రత, గుడ్ టచ్, బాడ్ టచ్, శక్తి యాప్ వినియోగంపై వేంపల్లె సీఐ టి.నరసింహులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పలు అంశాలపై అవగాహన కల్పించి, ప్రభుత్వం రూపొందించిన పలు టోల్ ఫ్రీ నెంబర్ ల ప్రాముఖ్యత గురించి వివరించారు. అలాగే శక్తి యాప్ ద్వారా ఆపద సమయంలో రక్షణ పొందవచ్చని సూచించారు. మహిళల బధ్రత, రక్షణకు ప్రభుత్వం ఈ యాప్ ని రూపొందించినట్లు తెలిపారు. చిన్న వయసులో జరిగే బాల్య వివాహాల వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు. పోలీస్ విభాగం తరుపున మహిళలకు ఎల్లవేళలా రక్షణ అందించేందుకు సిద్ధంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెన్నై హిందూస్తాన్ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా పొందిన ప్రియాంక



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలం కె.ఎస్.ఆర్.ఎం ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎ.ప్రియాంక చెన్నైలోని హిందూస్తాన్ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా పొందారు." ఆప్టిమైజ్డ్ వెహికిల్ డిటెక్షన్ ఇన్ డైనమిక్ ట్రాఫిక్ ఎన్విరాన్‌మెంట్ యూజింగ్ హైబ్రిడ్ డీప్ లెర్నింగ్ అప్రోచ్" అనే అంశంపై ఆమె నిర్వహించిన పరిశోధనను హిందూస్తాన్ విశ్వవిద్యాలయం ఐటి విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. గోపాలకృష్ణన్ పర్యవేక్షించారు. పరిశోధనలో కె.ఎస్.ఆర్.ఎం కాలేజ్ సీ.ఎస్.ఈ విభాగం ప్రొఫెసర్ వి.లోకేశ్వర్ రెడ్డి మార్గదర్శకత్వం అందించారు.డాక్టరేట్ సాధనలో సహకరించిన తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు, ఉపాధ్యాయులు మరియు తమ గైడ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు డాక్టర్ ప్రియాంక, కె.ఎస్.ఆర్.ఎం కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీ. ఎన్. ప్రసాద్ మరియు సీ.ఎస్.ఈ విభాగాధిపతి రామ్ ప్రకాష్ రెడ్డి ఆమెను అభినందించారు.పీహెచ్‌డి పట్టా పొందిన డాక్టర్ ప్రియాంకను పలువురు అధ్యాపకులు, అధికారులు అభినందనలు తెలియజేశారు.

## అసంఘిక కార్యకలాపాలపై జల్లెడ పడుతున్న పోలీసులు



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** కడప నగరంలో గంజాయి, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారిపై కఠిన చర్యలకు పోలీస్ అధికారులు స్పెషల్ పార్టీ సిబ్బంది ద్వారా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ,డ్రోన్ కెమెరాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నారు. జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో కడప వన్ టౌన్ సి.ఐ చిన్నపెద్దయ్య ఆధ్వర్యంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవనం, బహిరంగ మద్యపానం, అసాంఘిక కార్యకలాపాలు జరిగే అనుమానిత ప్రాంతాల్లో పోలీస్ అధికారులు, కడప సబ్ డివిజన్ స్పెషల్ పార్టీ సిబ్బంది దాడులు నిర్వహిస్తున్నారు. అత్యాధునిక డ్రోన్ కెమెరాల తో పాటు పోలీస్ సిబ్బంది రంగంలోకి దిగి జల్లెడ పడుతూ దాడులు చేయిస్తూ నిందితులను గుర్తించే కార్యక్రమం చేపట్టారు. అనుమానిత ప్రాంతాల నుండి పారిపోయిన నిందితులను డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి వారిని పట్టుకుని కౌన్సిలింగ్, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. శనివారం పాత బస్ స్టాండ్, బుగ్గవంక పరీవాహక ప్రాంతం, గుర్రాల గడ్డ, నారాయణ కాలేజ్ వెనక ప్రాంతం, తదితర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచడం ద్వారా అనుమానితులను గుర్తించే చర్యలు చేపట్టారు.

## దాతల సహకారంతో నిరాశ్రయులకు దుప్పట్ల పంపిణీ



కమలాపురం మేజర్‌న్యూస్ : నగర పంచాయతీ పరిధిలోని చలికాలాన్ని దృష్టిలో ఉంచుకుని, వీధుల్లో, రోడ్లపై, రైల్వే గేట్ సమీపంలో, దర్గా ఆవరణలో, ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్, ప్రధాన కూడళ్ల వద్ద నిద్రిస్తున్న యాచకులకు, నిరాశ్రయులకు మరియు అభాగ్యులకు మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కమలాపురం నగర పంచాయతీ కమిషనర్ బి. ప్రహ్లాద మరియు రైల్వే స్టేషన్ మాస్టర్ నాగమదయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని, వారి చేతుల మీదుగా దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ బి. ప్రహ్లాద మాట్లాడుతూ, "ఈ చలికాలంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమైన విషయం. సమాజ సేవలో యువత ముందుండాలి" అని పిలుపునిచ్చారు. ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్ కుమార్ మాట్లాడుతూ, "ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా దాతల సహకారంతో నాణ్యమైన దుప్పట్లను పంపిణీ చేయగలిగాము" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శీలం శ్రీనివాసులు, సుబ్బరాయుడు, శ్రీకాంత్ రెడ్డి, సునీల్, ఓబయ్య, సునీల్ కుమార్, వంశీ, భాష తదితరులు పాల్గొన్నారు.

## వైభవం..... హరిహర పుత్రుని గ్రామోత్సవం

### అలరించిన చిన్నారుల కోలాటం
### అయ్యప్ప నామస్మరణతో మారుమోగిన పురవీధులు

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** పట్టణ పరిధిలోని కడప రోడ్డులో వెలసిన శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానం లో శ్రీ అయ్యప్ప స్వామి గ్రామోత్సవం శనివారం ఆలయ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఆలయం నుంచి ప్రత్యేక అలంకరణలో శ్రీ గణపతి , సుబ్రహ్మణ్య, అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాలను పురవీధులలో ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ఊరేగించారు. ఈ గ్రామోత్సవంలో అయ్యప్ప స్వామి గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపుగా రాగా గ్రామస్తులు స్వామి వారికి కాయా కర్పూరం అందజేశారు. అంతకంటే ముందు గురు స్వాములు గుడిపాటి నరసింహులు, ఈశ్వరయ్య, పెద్దిరెడ్డిల ఆధ్వర్యంలో ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కేరళ వాయిద్యాలతో కోలాటాలతో సంబరాలతో బాణసంచాల తో స్వామివారి ఊరేగింపు సాగింది. అయ్యప్ప మాలాదారులు పేటితుల్లి ఆడుతూ అయ్యప్ప స్వామి నామస్మరణతో పట్టణ వీధులు మార్మోగాయి. చిన్నారుల కోలాటం ఎంతగానో ఆకట్టుకుంది. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాలాధారణ వేసిన భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## తొండూరు మండలంలో శాస్త్రవేత్తల క్షేత్ర ప్రదర్శన

**తొండూరు మేజర్‌న్యూస్ :** తొండూరు మండలంలోని మల్లెల మరియు బూచుపల్లి గ్రామాలలో చీని శనగ మరియు కంది పంటలను కడప KVK మరియు ARS శాస్త్రవేత్తలు సందర్శించడం జరిగింది. శనగ మరియు కంది పంటలలో ప్రస్తుతము వేరు కుళ్ళు తెగులు మరియు రబ్బర్ పురుగు , మారుకా మచ్చల పురుగు పంటను ఆశించినవని డా కే అంకయ్య కుమార్ , ప్రోగ్రాం కోఆర్డినేటర్ కెవికె ఊటుకూరు, డాక్టర్ కే సునీల్ కుమార్ ప్రధాన శాస్త్రవేత్త ARS ఊటుకూరు, డాక్టర్ ఎన్ కృష్ణ ప్రియ, కోఆర్డినేటర్ డాట్ సెంటర్ కడప, మరియు డా సి యాస్మిన్ సైంటిస్ట్ ARS ఊటుకూరు శాస్త్రవేత్తల బృందం తెలియజేశారు. 1. శనగ పంటలో రబ్బరు పురుగు మరియు వేరుకుళ్ళు తెగుళ్ల నివారణకు హెక్స క్రోనోజోల్ 400 ml ఎకరానికిం ఎమామెక్టిన్ బెంజోయేట్ 80గ్రాములు/ ఎకరానికిం 19:19:19 1కేజీ / ఎకరానికి పిచ్చుకారి చేసుకోవాలని తెలియజేశారు. 2. కంది పంటను ఆశించిన మారుక మచ్చల పురుగు నివారణకు కొరాజిన్ 60 ml ఎకరానికి ం 13.0.45= 10 గ్రామ్/ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని శాస్త్రవేత్తల బృందం రైతులకు తెలియజేశారు. 3. చీనీ తోటలలో వేరుకుళ్ళు మరియు పోలుసు పురుగులు, నల్లి, సూక్ష్మ పోషక నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టవలనని శాస్త్రవేత్తలు తెలిపారు వేరుకుళ్ళు నివారణకు రెడోమెల్ MZ 2.5 గ్రాములు / లీటర్ నీటికి చెట్టు మొదలు దగ్గర పోయవలెను. 4. నల్లి నివారణకు ప్రోఫినోపాస్ 2 ml లీటర్ నీటికి లేదా ఓ మైట్ 2ml లీటర్ నీటికి లేదా స్పైరోమెసపిన్ 1ml లీటర్ నీటికి 13.0.45 : 10 గ్రాముల లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. 5. పోలుసుపురుగు నివారణకు thiomethoxam 80 గ్రాము/ 1 ఎకరాకు ం సూక్ష్మ పోషకాల నివారణకు మల్టీప్లెక్స్ 10 గ్రాములు లీటర్ నీటి కలిపి పిచికారి చేసుకోవాలనీ శాస్త్రవేత్తలబృందం రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు (ADA) కె. రామ్మోహన్ రెడ్డి గారు మరియు మండల వ్యవసాయ అధికారి కే రాజుగారు మరియు రైతు సేవ కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు



## బాలికల కళాశాల విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం

కడప క్రైమ్ మేజర్ న్యూస్: మహిళా భద్రత'పై ప్రభుత్వ బాలికల కళాశాల విద్యార్థినులకు నగరంలోని మహిళా పోలీస్ స్టేషన్ వద్ద డిఎస్పి బాలస్వామి రెడ్డి ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఆపద సమయాల్లో తక్షణ సహాయం కోసం అందుబాటులో ఉన్న ముఖ్యమైన హెల్ప్‌లైన్ నంబర్లను వారికి డి.ఎస్.పి వివరించారు. తక్షణ పోలీస్ సాయానికి టోల్ ఫ్రీ నెంబర్లకు కాల్ చేయాలని సూచించారు. శక్తి' యాప్ మహిళలు, బాలికల రక్షణకు అత్యవసర పరిస్థితుల్లో ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ యాప్ యొక్క ప్రాముఖ్యత, దానిని ఎలా ఉపయోగించాలనే వివరాలను డి.ఎస్.పి వివరించారు.ఏదైనా అపాయం లేదా అనుకోని ఘటన జరిగి ప్రమాదంలో ఉన్నపుడు 'శక్తి' యాప్ ద్వారా తక్షణ సాయం పొందవచ్చున్నారు. ఎస్.ఓ.ఎస్ బటన్, డయల్ 112 నెంబర్ కు కాల్ చేసిన కేవలం 10 నిమిషాల్లో మీ చెంతకు పోలీసులు చేరుకొని సమస్య పరిష్కరించే దిశగా చర్యలు చేపడతారన్నారు. ప్రతి మహిళ, బాలిక తమ భద్రత కోసం ప్రభుత్వ కల్పించిన చట్టాలను తెలుసుకోవడం ఎంత ముఖ్యమో వివరించి, వారిని చైతన్యవంతులను చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు, అధ్యాపకులు, మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.




## జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు

కడప క్రైమ్ మేజర్‌న్యూస్ : కడప జిల్లా వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని వాహనదారులకు తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, అలా చేస్తే వారి తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది ప్రాణాలను కాపాడుతుందని వివరించారు. వేగంగా, అతిగా లోడ్ చేసి వాహనాలు నడపడం ప్రమాదకరమని, దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని, డ్రంకెన్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రోడ్డు భద్రతపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణాలు చేయాలని పోలీసులు కోరారు.



# టిడిపిలో బీసీలకు స్థానం లేదా?



**కాశినాయన మేజర్‌న్యూస్ :** కాశినాయన మండలంలోని ఇటుకుల పాడు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు అడవి రాముడు ఆవేదన వివరాల్లోకెళ్తే ఇదే గ్రామంలో 2019లో తెలుగుదేశం పార్టీ తరపున సర్పంచిగా పోటీ చేసిన అడవి రాముడు. అతి తక్కువ ఓట్లతో ఓడిపోవడం జరిగింది. ఈనాటి వరకు తెలుగుదేశం పార్టీ నే నమ్ముకొని ఆయన గ్రామంలో మండలంలో పార్టీ కోసం పనిచేస్తున్నారు అయితే నిన్న జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమం లో భాగంగా బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి రితీష్ రెడ్డి రాకను మాట మాత్రం సమాచారం అడవి రామునికి ఇవ్వకపోవడంతో ఆయన తీవ్ర మనస్థాపానికి గురై ఆవేదన వ్యక్తం చేశారు ఎందుకు తెలియపరచలేదని ఆయన ప్రశ్నించారు తెలుగుదేశం పార్టీ తరపున అహర్నిశలు కష్టపడి పనిచేసిన కార్యకర్తలను పార్టీ కార్యక్రమాలకు పిలవకుండా ఇటీవల వైసీపీ నుండి వచ్చి చేరిన వారికి ప్రాధాన్యతను ఇచ్చారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు కులమే కారణమా అయితే మా ఓట్లు పనికిరావా! బీసీలు రాజకీయాలు చేయకూడదా. మరి అలాంటప్పుడు సర్పంచిగా నన్ను అధిష్టానం గ్రామంలో ఉన్న టిడిపి నాయకులు ఎందుకు సర్పంచిగా పోటీ చేయించారో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

# లింగాల మండలంలో ఉపాధ్యాయులకు ఆటల పోటీలు

**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండల కేంద్రంలోని ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవర్నములో శనివారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై అనిల్ కుమార్ మరియు మండల విద్యాశాఖ అధికారులు సి. విశ్వనాథరెడ్డి ఎంఈఓ – బి. రామకృష్ణయ్య ఎంఈఓ-2 ఆధ్వర్యంలో పురుషులకు క్రికెట్, మహిళలకు ద్రోబాల్ పోటీలు ప్రారంభించడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్సై.అనిల్ కుమార్ మాట్లాడుతూ శారీరిక దృఢత్వం, మానసిక ఉల్లాసం అందరికీ అవసరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవడం అవసరం అంతేకాక మండలాలలో పాఠశాలలోని విద్యార్థుల భద్రత గురించి ఆయన మాట్లాడడం జరిగింది. మండల విద్యాశాఖ అధికారి-2 రామకృష్ణయ్య, మాట్లాడుతూ పాఠశాల భద్రతల భాగంగా అమ్మాయిల గురించి వారి భద్రత గురించి పాఠశాలలో తీసుకోవలసిన అమ్మాయిల భద్రత విషయములో పోలీసు వారి సహకారం తీసుకుంటామని ఆయన తెలియజేయడం జరిగింది. ఎంఈఓ విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ మానసిక శారీరక ఉల్లాసానికి క్రీడలు ప్రభుత్వం నిర్వహించడం మనం భాగస్వాములు కావడం చాలా సంతోషమని ఆయన తెలిపారు. డ్రిల్ మాస్టర్ విక్టర్ మాట్లాడుతూ మండలంలోని పురుష ఉపాధ్యాయులను రెండు టీములుగా విభజించి క్రికెట్ పోటీ నిర్వహించడం జరిగింది. అలాగే మహిళా ఉపాధ్యాయులకు త్రోబాలు పోటీ నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో సెలెక్ట్ కాబడిన ఉపాధ్యాయులు క్రికెట్ మరియు త్రో బాల్ ఆటలు డిసెంబర్ మాసంలో 13,14 తేదీలలో పులివెందుల డివిజన్ స్థాయిలో జరుగు పోటీలలో పాల్గొంటారని మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కె. విక్టర్ తెలిపారు.



# బృందా వృద్ధాశ్రమంలో ఘనంగా డాక్టర్ క్రిష్ణకిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలు




**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** చింతకొమ్మదిన్నె మండలం అజాద్ నగర్‌లో గల బృందా వృద్ధాశ్రమంలో ప్రముఖ ప్రజాసేవకుడు, పేదల పాలిట పెన్నిధి, దళిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ క్రిష్ణ కిషోర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం డాక్టర్ కె.కె.ఆర్ యూత్ అసోసియేషన్ మరియు బుగ్గలపల్లె యూత్ ఆధ్వర్యంలో చేపట్టబడింది. ఈ సందర్భంలో ఎదురూరు బాబు మాట్లాడుతూ, డాక్టర్ కిషోర్ రెడ్డి ప్రేరణతో వృద్ధుల సేవ కోసం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషకరమని తెలిపారు. పేదలకు ఉచిత వైద్యసేవలు అందించడం, నిరుపేద విద్యార్థుల విద్యకు ఆర్థిక సహాయం చేయడం, వారికి సూచనలు సలహాలు ఇవ్వడం వంటి సేవల ద్వారా డాక్టర్ కిషోర్ రెడ్డి ఎంతో మంది జీవితాలను వెలుగులోకి తెచ్చారని కొనియాడారు.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఉదాహరణను ప్రస్తావిస్తూప్రతి జన్మదినం రోజున నిరుపేద విద్యార్థులను దత్తత తీసుకుని చదివించడం ప్రజాసేవకు ఆదర్శమని పేర్కొన్నారు. పల్లెల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సమస్యలు తెలుసుకొని సహాయం అందించే డాక్టర్ కిషోర్ రెడ్డి కుల, మత, వర్గాల భేదాలు లేకుండా అందరినీ అన్నతమ్ముడు స్నేహంతో పలకరించడమే తన సేవా ధర్మమని ఆయన అన్నారు. "మానవ సేవే మాధవ సేవ" అనే నమ్మకంతో ప్రజలతో ఉంటున్న ఆయన అందరివాడని అభివర్ణించారు. డాక్టర్ క్రిష్ణ కిషోర్ రెడ్డి కి దీర్ఘాయుష్షు, ఆరోగ్యం, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని దేవుణ్ణి ప్రార్థిస్తూ, భవిష్యత్తులో మరింత ప్రజాసేవ చేస్తూ రాజకీయంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. "ఒక వైద్యుడు రాజకీయ నాయకుడు కావచ్చు కానీ ఒక రాజకీయ నాయకుడు డాక్టర్ కాలేడు" అనే నినాదంతో ప్రజలకోసం ప్రతి క్షణం కృషి చేస్తున్న ఆయన సేవా హృదయాన్ని ప్రసంశించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.కె.ఆర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎదురూరు వెంకటసుబ్బయ్య, బోయినపల్లి చిరంజీవి, బిట్టి వెంకటరమణ, బి. ఉదయ్ కిరణ్, ఆర్.ఎన్. రాజా (JAC చైర్మన్), కొట్టం సుబ్బారావు (జిల్లా అధ్యక్షుడు, యం ఆర్ పి యస్), కొడవటిగంటి నాగరాజు (పి యస్ యూ అధ్యక్షుడు), యం. అంకన్న (పిడివై యు రాష్ట్ర నాయకులు) తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల మండల స్థాయి క్రికెట్ జట్టు ఎంపిక పూర్తి



**చాపాడు మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న టీచర్స్ టోర్నమెంట్ 2025లో భాగంగా లక్ష్మీపేట హైస్కూల్ లో శనివారం ఉపాధ్యాయలతో క్రికెట్ టీం ఎంపికలు జరిగాయి. ఇందులో మొత్తం 16మందిని చాపాడు మండల క్రికెట్ టీం జట్టు గా ఎంపిక చేయడం జరిగింది. స్టాండ్ బై గా 4ని ఎంపిక చేయడం జరిగింది. ఇందులో బ్యాట్ మెన్స్, బౌలర్స్, ఆల్రౌండర్స్ వుండే విధంగా ఎంపిక జరిగింది. ఈ పోటీలలో ఉపాధ్యాయులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో లు వి. రవిశంకర్, వి. వంశీకృష్ణ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయలకు క్రీడలు నిర్వహించడం వలన క్రీడా స్ఫూర్తి పెంపొందుతుందని, ఆరోగ్యపరంగా శారీరక దృఢత్వాన్ని కలిగి ఉంటారని తెలిపారు. ఈ క్రికెట్ టీం జట్టు ఎంపికకు ప్రొద్దుటూరు క్రికెట్ అకాడమీ కోచ్ నరేష్ రెడ్డి జట్టు ను వారి ఆట తీరును పరిశీలించి ఎంపిక చేశారు. దీనికి గాను స్థానిక ఫీజికల్ డైరెక్టర్లు శివారెడ్డి, ఓబయ్య, ఓబులేసు, రాజేశ్వరి, వినోలియా రాణి, కృష్ణవేణి సహకరించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు, లక్ష్మీపేట ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ పాల్గొన్నారు. ఇక్కడ ఎంపికైనటువంటి క్రికెట్ జట్టు డివిజన్ స్థాయిలో డిసెంబర్ 13,14 తేదీలలో పాల్గొంటారని మండల విద్యాధికారి రవిశంకర్ తెలిపారు.

# కస్తూర్బా బాలిక విద్యాలయంలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

## విద్యార్థినుల ప్రతిభకు అతిథుల ప్రశంసలు - ఏపీసీ, జిసిడిఓల ఘన సన్మానం

**వల్లూరు మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం ఫుడ్ ఫెస్టివల్‌ను వైభవంగా నిర్వహించారు, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫుడ్ ప్రాసెసింగ్ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఈ ఫెస్టివల్‌ను ఏర్పాటు చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ నసీం మునిషా తెలిపారు, ఈ కార్యక్రమానికి అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ (ఏపీసీ) నిత్యానంద రాజు, గర్ల్స్ చైల్డ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ (జిసిడిఓ) రూతు ఆరోగ్యం మేరీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు, విద్యార్థినులు స్వయంగా రకరకాల వంటకాలను తయారు చేయగా, అతిథులతో పాటు తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది రుచిచూసి విద్యార్థినుల ప్రతిభను అభినందించారు, అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నిత్యానంద రాజు మాట్లాడుతు విద్యార్థినులు తరగతి గదుల్లో చదవడం మాత్రమే కాదు, ఈ తరహా ప్రాక్టికల్ కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా వారి సృజనాత్మకత, క్రమశిక్షణ, నిర్వహణ నైపుణ్యాలు పెరుగుతాయి, ఫుడ్ ప్రాసెసింగ్ ఈ యుగంలో అత్యంత ముఖ్యమైన రంగం, చిన్న వయస్సులోనే ఆచరణాత్మక జ్ఞానం పెంపొందేలా ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరం, ఈరోజు కేజీబీవీ విద్యార్థినులు చూపించిన ప్రతిభ చూస్తే భవిష్యత్తులో మంచి చెఫ్‌లు, ఎంట్రప్రెన్యూర్లుగా వెలుగొందగల సామర్థ్యం ఉన్నట్లు స్పష్టమవుతోందని పేర్కొన్నారు, అనంతరం గర్ల్స్ చైల్డ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ రూతు ఆరోగ్యం మేరీ మాట్లాడుతు ఫుడ్ ఫెస్టివల్స్ పిల్లల ఆరోగ్యంపై, ఆహారపు అలవాట్లపై మంచి అవగాహన పెంచుతాయి, పోషకాహారం విలువను అర్థం చేసుకోవడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ముఖ్యమైనవి అని విద్యార్థినులు చూపిన ఉత్సాహం, వంటల్లో వేసిన సృజనాత్మకత అభినందనీయం, ప్రతి వంటకం వెనుక పిల్లల శ్రమ, నేర్చుకునే ఆసక్తి కనిపించింది అన్నారు, ఈ కార్యక్రమం ద్వారా పిల్లలు సమూహంలో పనిచేయడం, విజ్ఞానాన్ని పంచుకోవడం వంటి మంచి లక్షణాలను పెంచుకుంటారు అని తెలిపారు, ప్రిన్సిపాల్ నసీం మునిషా మాట్లాడుతు కేజీబీవీ పాఠశాలలో చదువుతో పాటు జీవన నైపుణ్యాల్ని బోధించడం మా లక్ష్యం, ఫుడ్ ప్రాసెసింగ్‌లో భాగంగా ఈ ఫుడ్ ఫెస్టివల్‌ను నిర్వహించాం అని విద్యార్థినులు స్వయంగా పదార్థాల ఎంపిక నుంచి, వంట తయారు చేయడం, ప్రదర్శన వరకూ పూర్తి బాధ్యతతో పనిచేశారని పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెంచేందుకు, భవిష్యత్తులో ఉపయోగపడే నైపుణ్యాలను అందించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడిందన్నారు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారంతో ఫెస్టివల్ విజయవంతమైందని తెలిపారు, కార్యక్రమం అనంతరం ఏపీసీ నిత్యానంద రాజు, జిసిడిఓ రూతు ఆరోగ్యం మేరీలను పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు, కార్యక్రమంలో ఉపాధ్యాయురాళు ,, విద్యార్థినులు, విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు..






# డిట్వా తుపాన్ కారణంగా మున్సిపల్ సిబ్బందికి సెలవులు రద్దు

## మున్సిపల్ కమిషనర్ రంగస్వామి

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** డిట్వా తుఫాను కారణంగా మైదుకూరు మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న సిబ్బందికి సెలవులు రద్దు చేస్తున్నట్లు మైదుకూరు మున్సిపల్ కమిషనర్ రంగస్వామి తెలిపారు. అనంతరము కమిషనర్ రంగస్వామి మాట్లాడుతూ ప్రభుత్వ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 'డిట్వా' తుఫాన్ కారణంగా రాయలసీమలో భారీ వర్షాల కురుస్తాయని వాతావరణ కేంద్రం హెచ్చరించిన కారణంగా మైదుకూరు పురపాలక సంఘంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని కోరారు.అలాగే పాతబడిన భవనాలు, మట్టి మిద్దెలు మరియు ప్రమాదకరమైన నిర్మాణాలలో నివసించే వారందరూ కూడా సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని కోరారుమునిసిపల్ సిబ్బంది అందరూ ఫీల్డ్ లోఅప్రమత్తంగా ఉండాలని సూచించారు. సెలవులు ఇచ్చిన సిబ్బందికి సెలవులు రద్దు చేశారు.సిబ్బంది అందరూ కూడా హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉండాలన్నారు.

## స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహా స్వామికి ప్రత్యేక పూజలు





**బద్వేల్, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం పరిధిలోని వల్లేరవారి పల్లె గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు మార్గ శిర మాసం ప్రారంభంతో రెండవ శనివారం సందర్భంగా వైభవంగా అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది, తదుపరి స్వామి అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు,తదుపరి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదలు అందించారు. భక్తులు మాట్లాడుతూ సూదుర ప్రాంతము నుంచి వస్తున్న భక్తుల కు వసతి సౌకర్యం ఇక్కడ స్వామి వారి ఆలయం భోజన సౌకర్యం మరియు అన్ని సౌకర్యములను ఏర్పాటు చేస్తూ ఉన్నారు అని ప్రతి శనివారం స్వామి పూజ లు అలాకారం చాలా మనసుకు ఆనందంగా ఉంటుంది అని అలాగే స్వామి వారు మాకు ఉన్న అనారోగ్య సమస్యలను కనుకొని తగిన జాగ్రత్తలు,సూచనలు తెలుపుతారు,అదే విధముగా మాకు ధైర్యం ఇస్తూ మా సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేసి మాకు పరిష్కారాలు కూడా తెలిపి మా సమస్యలకు త్వరగా తీరడానికి తగిన పూజలు తెలిపి నిత్యం మాకు అందుబాటులో ఉంటారు అని తెలిపారు,తదుపరి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు,అన్నదాన కైంకర్యం నిర్వహించినవారు కలసపాడు మండలం తెల్లబాడు గ్రామం శిరిగిరి. వీరయ్య ధర్మపతి వీరమ్మ వీరి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మొండి బకాయిలు చెల్లించండి

### కాంగ్రెస్ నాయకులకు మున్సిపల్ అధికారులు నోటీసులు



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వానికి సంబంధించి మొండి బకాయిలు చెల్లించాలని కాంగ్రెస్ నాయకులకు మున్సిపల్ అధికారులు శనివారం నోటీసులు అందజేశారు. 2006వ సంవత్సరం నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి సంబంధించిన పన్ను చెల్లించకపోవడంతో అనేక మార్లు పార్టీ కార్యాలయానికి పార్టీ అధిష్టానానికి నోటీసులు మెయిల్ ద్వారా పంపించడం జరిగిందని మున్సిపల్ అధికారులు తెలిపారు. శనివారం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తుండడంతో మున్సిపల్ అధికారులు వెళ్లి 2,6వ సంవత్సరం నుంచి సుమారు 3,50,000 పన్ను ముందు బకాయిలు ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలని కమిషనర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## సి.కె దిన్నె పరిధిలో మహిళా భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం




**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు సి.కె దిన్నె పోలీస్ స్టేషన్ పరిధిలో 'మహిళా భద్రత' పై విస్తృత అవగాహన కార్యక్రమం చేపట్టారు. సి.కె. దిన్నె సి.ఐ బాలమద్దిలేటి ఆధ్వర్యంలో పోలీసులు రద్దీ ప్రాంతాల్లో ఫ్లెక్సీలు, పోస్టర్లు ఏర్పాటు చేశారు. మహిళల రక్షణ, భద్రతపై ప్రజలకు స్పష్టమైన సందేశం అందించేందుకు "మహిళల రక్షణ మన బాధ్యత రక్షణ పొందడం వారి హక్కు" అనే నినాదంతో పోస్టర్లు సిద్ధం చేసి, ఊటుకూరు సర్కిల్ సహా పలుకీలక ప్రాంతాల్లో అమర్చారు. ఆపద సమయంలో తక్షణ సహాయం పొందేందుకు అందుబాటులో ఉన్న ప్రధాన హెల్ప్‌లైన్ నంబర్లు ప్రజలకు చేరేలా పోస్టర్లలో పొందుపరిచారు: డయల్ 112–అత్యవసర సహాయం,చైల్డ్ లైన్ 1098 – పిల్లల రక్షణ, గృహ హింస 181, మహిళ వేధింపులు 1091,సైబర్ నేరాల టోల్ ఫ్రీ 1930,సైబర్ మిత్ర, ఈ కార్యక్రమం ద్వారా మహిళల భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో సహాయ కేంద్రాలకు చేరే మార్గాలను సులభతరం చేయడమే లక్ష్యంగా ఉందని అధికారులు తెలిపారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### బద్వేల్ తెదేపా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఇన్చార్జి రితీషకుమార్ రెడ్డి



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని కలసపాడు చెన్నుపల్లెలో పల్లెలో గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా రితిష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుంది అని ఇందులో భాగంగా ప్రతి ఎకరాకు నీటి భద్రత మరియు డిమాండ్ ఆధారిత పంటలు అధిక ప్రాధాన్యత మరియు సాగుకు టెక్నాలజీ జోడింపు మరియు ఫుడ్ ప్రాసెసింగ్ కు అధిక ప్రాధాన్యత మరియు రైతులు పండించే వివిధ రకాల పంటల ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించడం ప్రాధాన్యతగా తీసుకోవడం జరిగింది మరియు ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాముఖ్యత కల్పిస్తూ తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే దిశగా రైతాంగానికి అవగాహన కల్పిస్తున్నాము అని రైతులకు వ్యవసాయ శాఖ అందించే వివిధ రకాల పథకాలు గురించి క్లుప్తంగా ఇంటింటికి వెళ్లి వివరించడం జరిగింది బద్వేలు పోరుమామిళ్లలో మార్కెట్ యార్డులను త్వరలో పూర్తిచేసి రైతులకు అందుబాటులోకి తెస్తామన్నారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ సాధనకారి రంతతో మండల పార్టీ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి ఉపాధ్యక్షుడు పట్టాభిరెడ్డి . నీటి సంఘం అధ్యక్షులు కొత్తపల్లె చిన్న రంగారెడ్డి అన్నారెడ్డి శ్రీనివాసుల రెడ్డి యువనాయకులు మామిళ్ల పల్లె మన్యం మల్లికార్జునరెడ్డి కొత్తపల్లె స్వామి రంగారెడ్డి,శ్రావణ్ కుమార్ రెడ్డి పెద్దిరెడ్డి రామ కృష్ణారెడ్డి వీరారెడ్డి రసూల్ కలసపాడు షామీరు రసూల గంగాయపల్లె ముట్టి చెన్నయ్య ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్ర సిబ్బంది హర్ష ఏపీ సి ఎన్ ఎఫ్ స్టాఫ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్లు లేని వాహనాల పైన పోలీసుల కొరడా



మైదుకూరు, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ షెల్కె నచికేత్ విశ్వనాథ్, ఐపీఎస్, వారి ఆదేశాల మేరకు, మైదుకూరు డీఎస్పీ జి. రాజేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో మైదుకూరు అర్బన్ పోలీసులు శనివారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సరైన నెంబర్ ప్లేట్ లేని 21 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషనకు తీసుకొచ్చారు. అనంతరము వాహనదారులకు ఇన్స్పెక్టర్ కె. రమణారెడ్డి కౌన్సిలింగ్ ఇచ్చారు. అలాగే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలు తప్పక పాటించాలని సూచించారు. ట్రిపుల్ రైడింగ్ వాహనాలను సీజ్ చేసి వాటికి ఫైన్ వేయనున్నట్లు తెలిపారు. వాహనదారులు నెంబర్ ప్లేట్లు తప్పకుండా కలిగి ఉండాలని సూచించారు. వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా రోడ్లపై నడిపితే ఎవరిని ఉపేక్షించమని సీ.ఐ కె. రమణారెడ్డి అన్నారు. యజమానులను పోలీసులు స్టేషన్ కు పిలిపించి నెంబర్ ప్లేట్లు బిగింపజేసి వాహనాలను వారికి అప్పజెప్పారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ ఎస్. సుబ్బారావు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హెచ్.ఐ.వి పై అవగాహన కలిగి ఉండాలి

**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినం 1 డిసెంబర్ పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు ,జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టి.బి అధికారి డాక్టర్ యస్. రవి బాబు మాట్లాడుతూ అందరూ ప్రపంచ ఎయిడ్స్ దినం విజయవంతం చేయాలని కోరారు.డిసెంబర్ 1 వ తేది జరగ బోయే ర్యాలీ స్థానిక మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం నుండి సంధ్య సర్కిల్ మీదుగా ఐటిఐ దగ్గర మనవ హారం ప్రతిజ్ఞ చేసి అందరు వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో సమావేశం జరుగుతుంది. జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ %८% టి.బి అధికారి డాక్టర్ యస్. రవి బాబు మాట్లాడుతూ కమ్యూనిటీ సభ్యులు కూడా అందరితో సమానంగా ఉండాలని ఉద్దేశంతో ముగ్గుల పోటీలు జరిగింది. హెచ్.ఐ.వి., ఎయిడ్స్ వ్యాధి పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సమాజంలో ప్రతిఒక్కరికి అవగాహనా కార్యక్రమంలో భాగంగా ర్యాలిలో స్వచంద సంస్థలు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి బాగస్వాములు పాల్గొనడం జరిగింది. ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భాస్కర్ మాట్లాడుతూ అందరూ ప్రపంచ ఎయిడ్స్ దినం విజయవంతం చేయాలని జిల్లా కోరారు.

## నేషనల్ మీన్స్ పోటీ పరీక్షలకు సిద్ధం



**పులివెందుల,మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని అహోబిలాపురం మెయిన్ స్కూల్లో నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షా సిద్ధతకు కీలకంగా భావించిన ఆన్‌లైన్ ప్రశ్నాపత్రాన్ని ఈరోజు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అధికారికంగా ఆవిష్కరించారు. స్కూల్ అసిస్టెంట్స్ అసోసియేషన్, ఫిజికల్ సైన్స్ ఫోరం సంయుక్తంగా తయారు చేసిన ఈ ప్రశ్నాపత్రం 30వ తేదీ ఉదయం 10 గంటల నుంచి విద్యార్థులు, ప్రజలందరికీ ఆన్‌లైన్‌లో అందుబాటులోకి రానుంది. ఫిజికల్ సైన్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బి. మహేశ్వర్ రెడ్డి ప్రశ్నాపత్రాన్ని సాంకేతికంగా ఆన్‌లైన్‌లో పొందుపరచడంలో చేసిన విశేష కృషిని గుర్తిస్తూ, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అభినందనలు తెలిపారు. నేషనల్ మీన్స్ పరీక్షల్లో విద్యార్థులు మరింత సమర్థవంతంగా సిద్ధమయ్యేలా ఈ ప్రాజెక్ట్ తీసుకొచ్చిన విద్యా బృందం ప్రతి ఒక్కరి సేవలను ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పలు మండలాల నుండి వచ్చిన ప్రధానోపాధ్యాయులు, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు, అలాగే ఎంఈఓలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల శైక్షణ అభివృద్ధికి, ముఖ్యంగా నేషనల్ మీన్స్ పరీక్షల్లో విజయం సాధించేందుకు దోహదపడే ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది.

## అభివృద్ధి సంక్షేమం చంద్రబాబుకు రెండు కళ్ళు లాంటివి

### మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఇన్చార్జి రితీష్ రెడ్డి



కలసపాడు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబుకు అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు లాంటివని బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఇన్చార్జి రితీష్ రెడ్డిలు పేర్కొన్నారు శనివారం కలసపాడులోని వివిధ అభివృద్ధి పను లను పరిశీలించారు కలసపాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో నూతనంగా నిర్మి స్తున్న స్మార్ట్ కిచెన్ నిర్మాణ పనులను వారు పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు అనంతరం మండల పరిషత్ కార్యాల యం నుంచి అక్కివారిపల్లెకు నూతనంగా నిర్మిస్తున్న తారు రోడ్డు పనులకు వారు భూమి పూజ చేశారు అలాగే నూతనంగా నిర్మిస్తున్న బీసీ బాలుర వసతి గృహ నిర్మాణ పనులను పరిశీలించి అక్కడ అధికారులు చర్చించి వేగవంతం గా పూర్తి చేయాలని వారికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ బీడీఈ లక్ష్మీ మాధవి, ఏఈ బాల పుల్లయ్య ఎంఈఓ మస్తాన్వలి వార్డెన్ బాలుడు కాంట్రాక్టర్ రామకృష్ణారెడ్డి మండల తెదేపా అధ్యక్షుడు వెంక టరామిరెడ్డి ఉపాధ్యక్షుడు రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ సాధన కారి రంతో మన్యం మల్లికార్జునరెడ్డి కొత్తపల్లి స్వామి రంగారెడ్డి బుస్కె శ్రవణ్ కుమార్ రెడ్డి సుధాకర్ షామీర్ సలీం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..!

### బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి




**బద్వేల్, మేజర్‌న్యూస్ :** 'దిత్వా' తుఫాన్ కారణంగా రాయలసీమ లో భారీ వర్షాలు వస్తాయని వాతావరణ కేంద్రం హెచ్చరించిన కారణంగా బద్వేల్ పురపాలక సంఘంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని ఆయన కోరడమైనది. ప్రజలు పాతబడిన భవనాలు, మట్టి మిద్దెలు మరియు ప్రమాదకరమైన నిర్మాణాలలో నివసించే వారందరూ కూడా సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని అన్నారు. మునిసిపల్ సిబ్బంది అందరూ ఫీల్డ్ లోఅప్రమత్తంగా ఉండాలని,సెలవులు ఇచ్చిన సిబ్బందికి సెలవులు రద్దు చేయడమైనదనిసిబ్బంది అందరూ కూడా హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉండవలెను సిబ్బందిని ఆయన ఆదేశించారు.

# బిజేపి ధార్మిక్ సెల్ 2026 క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి సత్యకుమార్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని రాయల్ కౌంటీ రిసార్ట్స్ లో శనివారం భారతీయ జనతా పార్టీ ధార్మిక సెల్ వారి ఆధ్వర్యంలో ధార్మిక సెల్ వారు రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ అధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి, ఎన్టీఆర్ యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి, కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ శివ చంద్ర రెడ్డి, మాజీ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు ఒంటేరు భాస్కర్ రెడ్డి, 1వ పట్టణ అధ్యక్షుడు వంకదార నరేంద్ర రావు, ప్రధాన కార్యదర్శులు చెన్నా మోహన్, కుమార్, ముత్యాల శ్రీశ్రీ, సెక్రెటరీ హరికృష్ణ, లక్ష్మీ ప్రసన్న, వెంకటేశ్వర స్వామి కమిటీ మెంబర్ గుద్దేటి శివనాగిరెడ్డి, శివరాం, యజ్ఞవల్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాయిబాబా హై స్కూల్ లో ఘనంగా వింటర్ డే - స్నో డే

కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ : సాయిబాబా హై స్కూల్, కడపలో వింటర్ డే స్నో డే కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 46వ డివిజన్ కార్పొరేటర్ ఎం.వి. శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్కూల్ సీఈఓ ఎం. వి. శ్రీదేవి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు వింటర్ %ఽ% స్నో డే థీమ్ పై తయారు చేసిన తమ ఆర్ట్స్, క్రాఫ్ట్స్, మోడల్ను అద్భుతంగా ప్రదర్శించారు. చలికాల వాతావరణం, మంచు దృశ్యాలు, స్టోరీ బోర్డ్స్, పెయింటింగ్స్, కాటన్ కాఫ్ట్స్, 3%ణ% మోడల్స్ వంటి సృజనాత్మక కళా వస్తువులు సందర్శకులను ఆకట్టుకున్నాయి. పిల్లలలోని ప్రతిభను వెలికితీసే వేదికగా ఇది నిలిచింది. కార్యక్రమంలో వింటర్ మరియు స్నో డే సందర్భంగా విద్యార్థులు తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు, అలవాట్లు గురించి సూచించారు. చలికాలంలో జలుబు, దగ్గు, జ్వరాన్ని నివారించడానికి వేడిబట్టలు ధరించడం, వేడి ఆహారం తీసుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. చలికాలంలో కూడా తగినంత నీరు తాగడం ఆరోగ్యానికి అవసరమని చెప్పారు.

**వింటర్ డే – స్నో డే ముఖ్యత :** చలికాల మార్పులను పిల్లలకు పరిచయం చేయడం. ఆరోగ్య రక్షణపై అవగాహన పెంచడం,విద్యార్థుల సృజనాత్మక ప్రతిభను ప్రోత్సహించడం, టీమ్ వర్క్, క్రియేటివ్ ఆలోచనలను అభివృద్ధి చేయడం.

**విద్యార్థుల కోసం సూచనలు**

. చలికాలంలో తప్పనిసరిగా స్వెటర్ లేదా జాకెట్ ధరించాలి.
.చల్లని నీళ్లు మరియు కోల్డ్ ఐటమ్స్ తీసుకోవడం తగ్గించాలి. వేడి పాలు, పౌష్టిక ఆహారం తీసుకోవాలి. రోజు తగినంత నీరు తాగాలి. . దగ్గు, జలుబు ఉంటే టీచర్ / పేరెంట్స్కు వెంటనే తెలియజేయాలి.కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన విద్యార్థులు, టీచర్లు, స్టాఫ్ను కార్పొరేటర్ మరియు సీఈఓ శ్రీమతి ఎం.వి. శ్రీదేవి అభినందించారు.



# సందడి వీర ప్రతాప్ రెడ్డి నేత్రదానం : ఇద్దరు అంధులకు చూపు

చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ : చింతకొమ్మదిన్నె మండలం నరసన్నగారిపల్లి గ్రామానికి చెందిన సందడి వీర ప్రతాప్ రెడ్డి (58) మరణంతో, ఆయన కుటుంబం నేత్రదానం చేస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలిచింది. భార్య రత్నకుమారి, కుమారుడు జనార్ధన్ రెడ్డి, కోడలు రామసాయి అఖిల, కూతురు మీనాక్షి, అల్లుడు శివశంకర్ రెడ్డి, మనవరాలు వర్ణిక నేత్రదానానికి అంగీకరించారు.కుటుంబ సభ్యులు ఈ విషయాన్ని స్నేహా సేవాసమితి అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజులకు తెలియజేయగా, టెక్నీషియన్ ప్రశాంత్, ఎల్.వి. ప్రసాద్ నేత్రాలయం మేనేజర్ రెడ్డి బాబు కలిసి మృతుని స్వగృహానికి చేరుకుని కార్నియాలను సేకరించి ఎల్.వి. ప్రసాద్ నేత్రాలయానికి పంపించారు అని రాజు తెలిపారు. ఈ కార్నియాలు ఇద్దరు అంధులకు చూపు ఇవ్వనున్నాయి.ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ, “మనిషి మరణానంతరం మట్టిలో కలిసిపోయే నేత్రాలను దానం చేస్తే మరో ఇద్దరి జీవితాల్లో వెలుగు నిండుతుంది. నేత్రదానానికి ఆసక్తి ఉన్న వారు 9966509364 లేదా 9885339306కు సమాచారం ఇవ్వండి,” ఇలాగే ప్రతి కుటుంబం ముందుకు రావలసిందిగా పిలుపునిచ్చారు.



# శ్రీమద్భగవద్గీతా జయంతి ఉత్సవాలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక లైట్ పాలెం సెంటర్ లోని కైవల్య సత్సంగ్ ఎంవిఎస్ ధ్యాన మందిరంలో నేడు గీతా జయంతి ఉత్సవాలు కైవల్య సత్సంగ్ వ్యవస్థాపకులు జగద్గురు కైవల్య తీర్థస్వాముల ఆధ్వర్యంలో నిర్వహిస్తామని కైవల్య సత్సంగ్ శిష్య బృందం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు, సాయంత్రం 5:30 నుండి 8 గంటల వరకు గురువు, జ్ఞానేశ్వరమ్మ, శిష్య బృందంచే తాము గురువుల ద్వారా స్వీకరించిన భగవద్గీత అంతరార్థ జ్ఞానం పై ఉపన్యాసాలు ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక జిజ్ఞాసువులు అందరూ పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

# చల్లని రాత్రుల్లో మానవత్వానికి వెచ్చదనం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** చల్లని డిసెంబర్ రాత్రుల్లో వణుకుతున్న నిరుపేదలు, భిక్షాటన చేసేవారికి మానవత్వపు ముద్రను మిగిల్చుతూ మరోసారి తమ సేవా కార్యక్రమంతో మనసులను హత్తుకుంది. ప్రస్తుతం పెరుగుతున్న చలి కారణంగా రోడ్డుపై నిద్రించే అనేక మంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా నగరంలోని దేవాలయాలు, దర్గాలు, రైల్వే స్టేషన్‌లు, రోడ్డుపక్క వీధులు వంటి అనేక ప్రాంతాల్లో అవసరమైన వారికి దుప్పట్లు పంపిణీ చేయబడింది. ఈ మహత్తర కార్యక్రమం ఫౌండేషన్ ఛైర్మన్ మోరే లక్ష్మణరావు కుమార్తె మోరే హరిణి పేరుతో నిర్వహించబడింది. మానవతా భావాన్ని ప్రతిబింబించే స్ఫూర్తిదాయక ఆచరణగా నిలిచింది. చిన్న సహాయం కూడా పెద్ద మార్పు తీసుకురాగలదని ఛైర్మన్ మోరే లక్ష్మణరావు పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమంలో సుబహన్,అహమ్మద్ హుస్సేన్, మునీంద్రా,సురేష్ మరియు ఇతర వాలంటీర్లు స్ఫూర్తిదాయక పాత్ర పోషించారు.



# గెలుపే లక్ష్యంగా గ్రామ, వార్డు కమిటీల ఏర్పాటు




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక సంస్థల, సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ గెలుపే లక్ష్యంగా గ్రామ, వార్డు కమిటీల ఏర్పాటు జరుగుతోందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 27వ వార్డు క్లస్టర్ -4 నందు జరిగిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రొద్దుటూరు నియోజకవర్గం మండల అనుబంధ మరియు గ్రామ కమిటీల నియామక సమావేశం లో ఆయన పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకునే దిశగా గ్రామ కమిటీల నియామకాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, మున్సిపల్ వైస్ చైర్మన్లు పాతకోట బంగారు రెడ్డి, ఖాజా మొహిద్దిన్, కడప జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి, 28వ వార్డు కౌన్సిలర్ పాతకోట ముని వంశీధర్ రెడ్డి, అంగన్వాడీల అధ్యక్షురాలు గజ్జల కళావతి, ఆ క్లస్టర్ల అబ్జర్వర్లు యూనిట్ మెంబర్లు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం పై పర్యవేక్షణా లోపం కలిగిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

## ఏపీ ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మధ్యాహ్న భోజన పథకం పై పర్యవేక్షణా లోపం కలిగిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అమ్మలదిన్నె సుధాకర్ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక తహసిల్దార్ ని కలిసి వసంతపేట స్కూల్లో జరిగిన ఘటనపై ఆయన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత శుక్రవారం ప్రొద్దుటూరు పట్టణం వసంతపేట మున్సిపల్ హై స్కూల్ నందు మధ్యాహ్న భోజనం కలుషితమై విద్యార్థులకు అస్వస్థత ఏర్పడి ఆసుపత్రి పాలైనారని తెలిపారు అయితే వంట ఏజెన్సీ మరియు పాఠశాల హెడ్మాస్టర్ నిర్లక్ష్యం స్పష్టంగా కనపడుతుందన్నారు. శాలలో ఆహారం మొండిన తర్వాత హెడ్మాస్టర్ వండిన ఆహారాన్ని పరీక్షించాల్సిన అవసరం ఉందన్నారు. కానీ హెడ్మాస్టర్ల పర్యవేక్షణ లోపం వల్లనే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని తాసిల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత వంట ఏజెన్సీ వారి పైన మరియు హెడ్మాస్టర్ పైన క్రిమినల్ కేసులు నమోదు చేసేలా ఆదేశించాలని ఆయన డిమాండ్ చేశారు అంతేకాకుండా ప్రతిరోజు వండిన ఆహారాన్ని సంబంధిత అధికారులు స్కూళ్లకు వెళ్లి పర్యవేక్షించేలా ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. నిత్యం పర్యవేక్షించని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏపీ ఎంఆర్పిఎస్ డిమాండ్ చేస్తుందన్నారు అలాగే ప్రొద్దుటూరు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజన పథకం మెనూ సక్రమంగా అమలు జరగడం లేదని తెలిపారు అనంతరం ఎద్దుల వెంకటసుబ్బమ్మ మున్సిపల్ పాఠశాలలో విద్యార్థులకు వండిన ఆహారాన్ని కిచెన్ పరిసరాలను వాటర్ ప్లాంట్ ను ఆయన సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రాగునీరు కలుషితంగా ఉందని తక్షణమే వాటిని రిపేరు చేయించి మంచినీరు అందేలా చేయాలని ఆయన డిమాండ్ చేశారు పాఠశాల ఆవరణలో పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో బి సుబ్బరాయుడు ప్రతాప్ రాజు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సార్ఐటీలో నషా ముక్త యువ వికసిత్ భారత్ కార్యక్రమం




ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని లింగాపురం గ్రామంలో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీలో నషా ముక్త యువ వికసిత్ భారత్ కార్యక్రమం జరిగింది. భారతదేశంలో ఉన్న యువత మాదకద్రవ్యాల, చెడు వ్యసనాల బారిన పడకుండా వికసిత్ భారత్ నిర్మాణంలో భాగమవ్వాలి అని తెలంగాణ ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాల బజరంగ్ దళ్ కన్వీనర్ వీర కుమారస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ నాగభూషణ్, యాంటీ డ్రగ్ సీఐ రియాజ్ అహ్మద్, ఎస్సై నాగ కీర్తన, సైబర్ క్రైమ్ ఎస్సై అరుణ్ రెడ్డి, సామాజిక సమరసత ప్రముఖ్ రెడ్డి కుమార్, కడప విభాగ్ సంఘటన కార్యదర్శి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# యువత అధిక వేగాన్ని దూరం పెట్టాలి - ట్రాఫిక్ సిఐ రాజగోపాల్



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: యువత అధిక వేగాన్ని దూరం పెట్టాలని ట్రాఫిక్ సిఐ రాజగోపాల్ సూచించారు. శనివారం స్థానిక వినాయక నగర్ 4 రోడ్ల వద్ద ఐడియల్ యూత్ మూవ్‌మెంట్ (ఐవైఎం) ఆధ్వర్యంలో ట్రాఫిక్ వైలేషన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజ గోపాల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు రహదారి భద్రతపై సూచనలు ఇచ్చారు. ట్రాఫిక్ సిఐ రాజ గోపాల్ మాట్లాడుతూ అధిక వేగం ప్రమాదాలకు ప్రధాన కారణం అని, యువత అధిక వేగాన్ని దూరం పెట్టాలని సూచించారు. సిగ్నల్ జంపింగ్, వ్రాంగ్ రూట్స్‌లో డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ చేయడం చట్టపరంగా నేరమని వివరించారు. సైలెన్సర్లలో మార్పులు, లౌడ్ ఎగ్జాస్ట్‌లు, అనవసర హారన్ వినియోగం ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తాయని తెలిపారు. మొబైల్ ఫోన్ వినియోగం డ్రైవింగ్ సమయంలో ప్రమాదాలను రెట్టింపు చేస్తుందని హెచ్చరించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా వాడాలని, ప్రాణాలను కాపాడేదే ట్రాఫిక్ నియమాలు అని చెప్పారు. అధికారులు మాట్లాడుతూ, రహదారి ప్రమాదాల్లో ఎక్కువ భాగం ప్రజల నిర్లక్ష్యం వల్లనే జరుగుతాయని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ఐవైఎం ప్రతినిధులు మాట్లాడుతూ, సమాజంలో రహదారి భద్రతపై అవగాహన పెంచడానికి ఇలాంటి కార్యక్రమాలను రాష్ట్రం మొత్తం 28 నవంబర్ నుండి 30 నవంబర్ వరకు చేస్తున్నారు అని తెలిపారు. కార్యక్రమం ముగింపులో పాల్గొన్న వారందరూ ట్రాఫిక్ నియమాలను గౌరవంగా పాటించేందుకు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఐవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు మొహమ్మద్ షఫీ, ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం, ఐవైఎం కడప జిల్లా అధ్యక్షుడు ఎస్. అబ్దుల్ రెహమాన్, యూనిట్ అధ్యక్షుడు ఇస్మాయిల్ జబీఉల్లా, జమా అతే ఇస్లామీ హింద్ ఉపాధ్యక్షులు షఫివుల్లా పాల్గొన్నారు.

# దైవభక్తిలో దాతృత్వం దాగి ఉంది



కడప టౌన్, మేజర్ న్యూస్: నగరంలోని భగత్ సింగ్ నగర్ కు చెందిన పాస్టర్ సందీప్ రాజు ఇటీవల ఆకస్మాత్తుగా మృతి చెందడంపై సంతాపం తెలుపుతూ స్పందించిన తిరుపతికి చెందిన క్రీస్తు సంఘ దైవజనులు కేకే సుధీర్ పిలుపు మేరకు ఆంధ్ర తెలంగాణ క్రీస్తు సంఘ దైవజనులు భర్తను కోల్పోయిన మహిళ టియస్ ఉమా, ఐదు సంవత్సరాల బాలుడు సాత్విక్ రాజు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చదువు నిమిత్తం, ఆమె ఉపాధి కొరకు రూ72,000 ఆర్థిక సహాయాన్ని పోగుచేసి అందజేశారు. అందులో భూస్థాపనకు, ప్రస్తుత ఖర్చులకు కొంత నగదు, బట్టలు ఆమె చేతికి అందించి, మిగతా 60,000 చిన్న బాబు పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో పిక్స్ డిపాజిట్ చేశారు. ఈ కార్యక్రమంలో దైవజనులు కేకే సుధీర్, సుబోస్ చంద్ర బోస్, కృపా కాలనీకి చెందిన పాస్టర్ పి.మహేష్ మాట్లాడుతూ ఆదరణను కోల్పోయిన ఉమా, బాలుడు స్వాతికి రాజ్ లను దృష్టిలో ఉంచుకొని వారికి సహాయం అందించుటలో క్రీస్తు సంఘ దైవజనులుగా ముందుకు వచ్చామని దైవగుణంలోనే దాతృత్వం దాగి ఉందని, మానవత్వాన్ని చూపిన క్రీస్తు బాటలో ప్రతి ఒక్కరు నడవాలని, ఒకరికొకరు సహాయపడుతూ భవిష్యత్తులో మరింతగా కలిసికట్టుగా ముందుకు సాగుతూ దైవ సేవలో పాటు, సమాజ సేవలు చేయడమే నిజమైన దైవభక్తికి నిదర్శనమని దీనిలోనే నిజమైన సంతోషం ఉందని వారు వర్ణించారు. భర్తను కోల్పోయిన పేద మహిళా ఉమా తనకు సహకరించిన ఆయా ప్రాంతాల క్రీస్తు సంఘ దైవజనులందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సేవకులు వి.కిరణ్, పి.రవితేజ, జె.లక్ష్మీనారాయణ, వినోద్, కె.రజినీకాంత్, దేవకుమార్, జ్ఞానేంద్ర, డేనియల్, జాన్సన్, ఎఫ్రాయిము, డేవిడ్, వేమయ్య పాల్గొన్నారు.

# చెన్ను పల్లెలో మాజీ మంత్రి వీరారెడ్డి మనవడికి బ్రహ్మరథం





కలసపాడు మేజర్‌న్యూస్ : కలసపాడు మండలం చెన్నుపల్లెలో మాజీ మంత్రి వీరారెడ్డి మనమడు బద్వేల్ టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే విజయమ్మకు శనివారం బ్రహ్మరథం పట్టారు. చెన్నుపల్లిలో సుమారు 40 లక్షల రూపాయల తో సి.సి రోడ్డు పనులకు రితేష్ రెడ్డి ,విజయమ్మ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మనవడు రితేష్ రెడ్డిని చూసేందుకు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. బద్వేల్ రాజకీయాలలో వీరారెడ్డికి చెన్నె పల్లె గ్రామం పంచాయతీ ప్రజలు ఏకగ్రీవంగా ప్రతి ఎన్నికలలో ఓట్లు వేసి గెలిపించేవారు. చాలా కాలం తర్వాత గ్రామానికి పెద్దాయన మనవడు రావడంతో ప్రజలు ఆనంద పరవశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మమేకమై అందరిని ఆప్యాయంగా పలకరించారు. గ్రామ అభివృద్ధికి తను ఎల్లవేళలా కృషి చేస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు.

# రైతు ఉత్పత్తిదారుల సహకార సంఘం రెండవ వార్షికోత్సవ మహాసభ

మైదుకూరు మేజర్‌న్యూస్ : మైదుకూరు మండల రైతు ఉత్పత్తి దారుల సహకార సంఘం రెండవ వార్షికోత్సవ మహాసభ సమావేశం శనివారం స్థానిక వెలుగు కార్యాలయంలో జరిగింది. అధ్యక్షులు రమాదేవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పి. జయరాజు హాజరయ్యారు. అనంతరము జయరాజ్ మాట్లాడుతూ త్వరలో ప్రభుత్వము నుండి రైతు ఉత్పత్తి దారుల సంఘానికి పెద్ద ఎత్తున నిధులు వస్తున్నాయి కావున ప్రతి క్రమం తప్పని పొదూపులు,క్రమం తప్పని సమావేశములు,పుస్తక నిర్వహణ చేయాలన్నారు రాబోయే కొద్ది నెలల్లో ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ యొక్క సేవలు విస్తృతం చేస్తామన్నారు.ప్రతి ఫ్ పి జి కి రివాల్వింగ్ ఫండ్ అందజేస్తామన్నారు.రమాదేవి మాట్లాడుతూ ఫ్ పి జి లు ప్రభుత్వ సేవలను ఉపయోగించుకొని అభివృద్ధి పొందాలన్నారు.సమావేశంనకు అధ్యక్షురాలు రమాదేవి కార్యదర్శి సావిత్రి,ఏపీఎం జయరాజు,సీసీలు గంగిరెడ్డి,రసూల్, లెనిన్ చంద్ర రెడ్డి,కళావతి,శ్రీనివాసులు మరియు ఫ్ పి జి ల లీడర్స్ పాల్గొన్నారు.



# పేదలకు ఇచ్చిన స్థలాలు.. పెద్దలపాలు.. ఆర్ సి పి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి

కడప టౌన్, మేజర్ న్యూస్: పేదలకు ఇచ్చిన స్థలాలు పెద్దల వశం అయ్యాయని, ఇక్కడ ఇల్లను కొన్న వారందరూ ధనవంతులేనని, ఒక్కొక్కరికి తక్కువ అంటే మూడు, నాలుగు ఇల్లు ఉన్నాయని, ఆచారి నగర్ పైన సమగ్రమైన దర్యాప్తు చేయాలని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి కోరారు. శనివారం ఆయన తన ప్రతినిధుల బృందంతో ఆ ప్రాంతంలో పర్యటించారు,. ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశ్రామిక వాడ పరిసర ప్రాంతాలలోని సరోజినీ నగర్, టిడ్కో ఇళ్ళ సమీపంలో ఆచారి నగర్ పేరుతో పుట్లంపల్లి చెరువులో ఇబ్బడి ముబ్బడిగా జగన్ ప్రభుత్వం లో పేదలకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేశారన్నారు. పుట్లంపల్లి చెరువును సుందరీకరణ పేరుతో నీటిని అంచుల వరకు నింపే పనిలో ప్రభుత్వ అధికారులు ప్రణాళికలు చేస్తున్నారని అలాంటి చెరువులో ఓ పక్క అలుగు దాటుకొని నడి చెరువులోకి ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో వర్షాలు వస్తే ఆ ఇల్లు మునక తప్పవని అయన హెచ్చరించారు.ఒక్కొక్కరు మూడు నాలుగు కలుపుకొని రానున్న రోజుల్లో బహుళ అంతస్తుల తరహాలో ఇళ్లను నిర్మించుకోవడానికి కావలసిన స్థలాలను సేకరించినట్టుగా కనిపిస్తున్నదని, దీనికి అప్పటిలో పనిచేసిన తాసిల్దారు, వీఆర్వో ల కను సన్నల్లోనే యదేచ్ఛగా అక్రమాలు జరిగాయని ఇల్లు పక్కదారి పట్టించారన్నారు. ఈ విషయాన్ని,రానున్న రోజుల్లో, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆర్ సి పి నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్, విజయ్ కుమార్, రవి, వినోద్, కొండయ్య, గంగయ్య పాల్గొన్నారు.





# రిలయన్స్ ఫౌండేషన్ వారి సూచనలతో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి

దువ్వూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మండల పరిధిలోని సంగటి తిమ్మయ్యపల్లె గ్రామానికి చెందిన రైతు సిద్దయ్య గత పది సంవత్సరాలుగా 2 ఎకరాల పొలంలో వ్యవసాయం చేస్తుండే వారు. అందులో భాగంగా ఈ సంవత్సరం 2 ఎకరా వరి వేసాము. మాది పూర్తిగా వ్యవసాయాధారిత కుటుంబం. నాకు ఇద్దరు సంతానము , వారు చదువుకుంటున్నారు, మాకు పొలం మీద వచ్చే ఆదాయమే మా కుటుంబానికి జీవనాధారం. చిన్నప్పటి నుండి పెద్దలతో పాటు పొలంలోనే పెరిగి, వాళ్లు ఎలా వ్యవసాయం చేసేవారో అలాగే నేను కూడా వ్యవసాయం చేసే వాడిని . ఈ సంవత్సరం నేను రిలయన్స్ ఫౌండేషన్ పరిచయం అయ్యారు. సొంతంగానే వ్యవసాయం చేసేవాడిని, దీని వలన అధిక పెట్టుబడి పెట్టడం సరైన అవగాహన లేక పోవడం వలన సమయానికి సరైన మందులు కొట్టక .వచ్చిన తెగుళ్లు గుర్తించక నష్టం వచ్చేది. ఈ సంవత్సరం కూడా ప్రతి ఏటా లాగానే 2 ఎకరాల్లో వరి వేశాను , నా లాగే మా గ్రామంలో కొందరు రైతులు వరి పండించారు. కానీ వారి కంటే నాకు 10 బస్తాలు అధికంగా దిగుబడి వచ్చింది . దీనికి కారణం నేను మొదటి నుండి రిలయన్స్ ఫౌండేషన్ వారి సూచనలను పాటించడం. ఈ సంవత్సరం కూడా నేను మా గ్రామంలో ఏర్పాటు చేసిన ఆడియో కాన్ఫరెన్స్ ప్రోగ్రాంలో శాస్త్రవేత్త గారికీ , నేను ప్రస్తుతము వరిలో సుడిదధోమ ఎన్ని మందులు కొట్టిన ఉద్పతి తగ్గకపోవడము వలన చాలా డబ్బు నష్టము వచ్చిందని దీని నివారణ గురించి అడిగాను. అందుకు శాస్త్రవేత్త గారు సుడి దోమ, తెల్ల మచ్చ దోమలు దుబ్బుల అడుగున నీటిమట్టం పై ఉండి రసాన్నిపీలుస్తూ ఎండిపోతుందని దీని నివారణకు మంచి రకాలు సాగు చేయాలి. పొలాన్ని అడపా దడపా ఆరబెట్టాలి అని సలహాలు సూచనలు తెలియజేసారు. గతంలో అయితే ఇటువంటి సమాచారం ఎవరు కూడా చేప్పేవారు లేక పోవడంతో మందుల షాప్ లో ఇచ్చినవి వాడడం వలన అవి సరిగా పనిచేయక పోవడం వలన అధిక మందులు పెటుబడి భారం



ఉండేది. ఈ సంవత్సరం రిలయన్స్ ఫౌండేషన్ వారి సలహాలు పాటించడం వలన నాకు 10 బస్తాలు దిగుబడి పెరగడంతో పాటు 5000/- రూ వరకు ఖర్చు తగ్గింది, అలాగే మాకు పంట అయ్యేవరకు వరి పంట గురించి వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేసి వరి పంటను కాపాడుకొనేటట్లు చేసి మంచి దిగుబడి పండించేందుకు మాకు సహాయంగా రిలయన్స్ ఫౌండేషన్ అండగా ఉన్నారు. దిగుబడి లో 15,000 రూపాయల వరకు నేను పొందగలగినాను. సాంకేతికంగా తెగుళ్ళ మరియు యాజమన్య పద్ధతులను తేలుసుకోకలిగాము. రిలయన్స్ ఫౌండేషన్ వారి సహాయ, సహకారము తో ఇదంతా పొందగల్గినాను. మా గ్రామంలో మాకు మంచి సలహాలను ఏర్పాటు చేసిన రిలయన్స్ ఫౌండేషన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని రైతు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన డీసీఎంఎస్ చైర్మన్ ఎర్రగుంట్ల జయప్రకాష్ నారాయణ బాబు



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలంలోని చింతలపల్లి ఆర్‌బి కే కేంద్రం వద్ద పౌతు నిర్వ హించిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కడప జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ ఎర్రగుంట్ల జయప్రకాష్ నారాయణ బాబు అకస్మాత్తుగా తనిఖీ చేయడం జరిగింది.. అక్కడ ఉండే డీసీఎంఎస్ మరియు ఆర్ బి కే బి ఏ లతో మాట్లాడి రైతు లేక ధాన్యాన్ని తొందరగా కొను గోలు చేయాలని సూచనలు ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో సచివాల యం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల టీచర్స్ క్రికెట్ జట్టు ఎంపిక

ఎంఈఓ ప్రసాద్




**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు ఆదేశాల మేరకు మండలంలోని ఉపాధ్యాయుల క్రికెట్ జట్టును ఎంపిక చేసినట్లు మం డల విద్యాశాఖ అధికారి ప్రసాద్ తెలిపారు శనివారం మండల కేంద్రమైన రాజుపాళెంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఈ ఎంపికను నిర్వహించారు దాదాపు 25మంది ఉపాధ్యాయులు హాజరుకాగా అందులో ప్రతిభా కలిగిన15 మందిని ఎంపిక చేశామన్నారు మండల టీచర్స్ క్రికెట్ టీమ్ డిసెంబర్ 13,14 తేదీలలో డివిజన్ స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొం టారని తెలిపారు కమిషనర్ జారీ చేసిన నిబంధనల మేరకు పారదర్శకంగా ఈ క్రికెట్ జట్టును ఎంపిక పూర్తి చేశా ఉన్నారు ఈ ఎంపికలో ప్రధానోపా ధ్యాయులు వసుంధర దేవి లక్ష్మీనారాయణ రెడ్డి ఫిజికల్ డైరెక్టర్లు జిలాని భాష సుబ్బయ్య జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరులో డ్రగ్స్,గంజాయి ముఠా పై చర్యలు తీసుకోవాలి

డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్




**కడప ఎద్యుకేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు డివైఎఫ్ఐ నగర నాయకుడు పెంచలయ్యను హతమార్చిన గంజాయి ముఠాను,దోషులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి. డ్రగ్స్,గంజాయి వంటి మత్తు పదార్థాలను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ డిమాండ్.నెల్లూరు జిల్లా లో డివైఎఫ్ఐ నాయకుడిని హతమార్చిన గంజాయి ముఠాను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ ఈ సందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ నెల్లూరులో డివైఎఫ్ఐ నాయకులు పెంచలయ్య తాను నివాసం ఉండే ప్రాంతంలో యువకులను మత్తు పదార్థాలకు బానిసలుగా చేస్తూ గంజాయి విక్రయిస్తున్న ముఠాను అడ్డుకునేందుకు వారిపై పోలీసులకు పిర్యాదు చేసి ఆ ప్రాంతంలో యువకులకు గంజాయి అందకుండా మత్తు పదార్థాలకు బానిసవ్వకుండా గంజాయి ముఠా పై పోరాటం చేశాడని వారు తెలిపారు. దీనిని మనసులో పెట్టుకొని కక్షపూరితంగా గంజాయి ముఠా ఓర్వలేనితనంతో ఎలా అయినా సరే పెంచలయ్యను హతమార్చాలని కక్ష్యతో దారిలో కాపు కాచి హతమార్చడం జరిగిందని ఈ ఘటనని డివైఎఫ్ఐ ఖండిస్తుందని వారు తెలిపారు. రాష్ట్రంలో గంజాయి డ్రగ్స్ ముఠా అరాచకాలు ఎక్కువయ్యాయి అన్నారు. వీటిని అరికట్టడంలో పాలకవర్గం పూర్తిగా విఫలం చెందిందన్నారు. గంజాయి ముఠా ఏ స్థాయికి వెళ్లిందంటే నిందితులను పట్టుకోవడానికి వెళ్లిన పోలీసులపై దాడులకు తెగబడే స్థాయికి గంజాయి బ్యాచ్ వెళ్లిందంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చున్నారు. డ్రగ్స్ గంజాయి పైన డివైఎఫ్ఐ పోరాటం కొనసాగుతుందని దాడులకు భయపడేది లేదని భవిష్యత్తులో వీటిపైన మరింత తీవ్రస్థాయిలో పోరాటాలు సాగిస్తామని డ్రగ్స్ అంతం డివైఎఫ్ఐ పంతంగా ముందుకు సాగుతామని నెల్లూరులో డివైఎఫ్ఐ నాయకులు పెంచలయ్య ను హతమార్చిన గంజాయి ముఠాను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

# వరి కోతలకు వచ్చిన సందర్భంగా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

మండల వ్యవసాయ అధికారిని దేవి పద్మలత

చాపాడు మేజర్‌న్యూస్ : ద్విత్వ తుఫాను నేపథ్యంలో కోతకు వచ్చిన వరి పంటను కాపాడుకోవడానికి రైతన్నలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చాపాడు మండల వ్యవసాయ అధికారిని దేవీపట్నం లతో తెలిపారు. వరి కోతకు ముందు వర్షాలు వచ్చినప్పుడు వరి వెన్నుల మీద ఒక లీటర్ నీటికి 50 గ్రాములు చొప్పున ఉప్పును లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని. అలాగే వరి కోత తరువాత వర్షాలు పడినప్పుడు ఒక లీటర్ నీటికి 50 గ్రాముల ఉప్పు కలిపిన ద్రావణంలో కంకులను ముంచి ఆరబెట్టి చిన్న కుప్పలుగా వేసుకోవాలి. ఈ విధంగా చేస్తే 10 నుండి 15 రోజుల వరకు వడ్లు రంగు మారడం కానీ తెగులు రాకుండా ఉంటాయి.ఎకరాకి పది నుండి 15 కిలోల ఉప్పు అవసరమవుతుంది. 3)ఒకవేళ తడిసిన కంకుల మీద ద్రావణం చల్లడానికి వీలుకాకపోతే కుప్పలుగా వేస్తున్నప్పుడు ప్రతి పొర వరి కంకుల పైన ఉప్పు పొడిని చల్లాలి. ఒక క్వింటా వడ్లకు ఒక కిలో ఉప్పు, మరియు నాలుగు కిలోల ఊక లేదా చిన్నచిన్న ముక్కలుగా చేసిన ఎండు గడ్డిని వేయాలి. వారం రోజుల తర్వాత ఆరబెట్టుకోవాలి.4)పడిపో యిన చేలలో గింజలు రంగు మా రటం, మా గుడు తెగులు మరియు మానిపండు తెగులు వ్యాప్తి నివారించడానికి ఎకరాకు 200 మి. లీ. ప్రొ పికోనాజోల్ పిచికారీ చేయాలి. రైతన్న తమకు వీలైన పద్ధతిలో చేతికి వచ్చిన పంటను కాపాడుకోవాలని కోరుకుంటున్నామన్నారు.

# కడపలో జరిగే బాలోత్సవంలో ఆరు బహుమతులు సాధించిన రెయిన్బో స్కూల్ విద్యార్థులు



**ఖాజీపేట మేజర్‌న్యూస్:** కడపలో శని,ఆదివారాల్లో నిర్వహిస్తున్న బాలోత్సవంలో రెయిన్బో హైస్కూల్ విద్యార్థులు తొలి రోజే తమ సత్తా చాటారు. వివిధ విభాగాల్లో పోటీ పడి మొత్తం ఆరు బహుమతులు కైవసం చేసుకుని ప్రతిభను ప్రదర్శించారు.రెయిన్బో హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ తవ్వ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, “మా విద్యార్థులు మొదటి రోజే ఆరు బహుమతులు సాధించడం హర్షణీయమైన విషయం. రేపటి కల్చరల్, సబ్జెక్టు పోటీల్లో కూడా వారు మరిన్ని విజయాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.విజయాల కోసం శ్రమించిన విద్యార్థులను, వారికి మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

# వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వంకెల పెద్ద పోలిరెడ్డిని సన్మానించిన అభిమానులు



బద్వేల్, మేజర్‌న్యూస్ : వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా వైసీపీ నాయకుడు వంకల పోల్ రెడ్డి ని నియమించిన శుభసందర్భంగా బద్వేల్ మండలం మండల ఉపాధ్యక్షుడు బుట్టి నరసింహ రెడ్డి,రాజుపాలెం పంచాయతీ సర్పంచ్ పోకల వెంకటసుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ పోకల రమణారెడ్డి, సీనియర్ నాయకులు బుట్టి చిదానందం రెడ్డి, సంధ్య రేడిమెడ్ షాప్ యజమాని దామోదర్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి రెడ్డి,యారవ గణపతి రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, శ్రీను వాసు రాజు లు మర్యాద పూర్వకంగా కలిసి కేక్ కట్ చేసి, గజమాల తో సన్మానం చేసి అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమచితస్థానం లభిస్తుంది అనేదానికి నేనే ఒక నిదర్శనమని ఆయన అన్నారు. నాపై నమ్మకముతో వైసిపి అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ పదవిలో నియమించడంతో వైసిపి కార్యకర్తగా పనిచేసి నియోజకవర్గ పరిధిలో మరింత పార్టీ బలోపేతం అయ్యేందుకు సాయి శక్తుల కృషి చేస్తానన్నారు. కార్యకర్తల కోసం వారి సమస్యల పరిష్కార కోసం మరింతబాధ్యతగాపనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో బద్వేల్ జడ్పిటిసి వంకెల చిన్న పోలిరెడ్డి, పుట్టాయిపల్లి సర్పంచ్ వంకెల జయరామిరెడ్డి, మణ్యం రామిరెడ్డి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.